జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 09 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 365 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:34 AM , సూర్యాస్తమయం : 06:29 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్

కాలిఫోర్నియా,మార్చి8(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలయిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ జాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు.

మిగతా1 2లో..

## గుజరాత్ కాంగ్రెస్‌పై బీజేపీ ప్రభావం

**సగం మంది కాంగ్రెస్ వారు బీజేపీతో ములాఖత్**

**రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**

గాంధీనగర్,మార్చి8(ప్రజాజ్యోతి): గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ

మిగతా 2లో..

# మహిళాశక్తితో రాష్ట్రానికి చంద్రగ్రహణం వీడింది

## ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది

- అన్నగా మాటిస్తున్నా..కోటీశ్వరులను చేస్తా
- మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి
- మహిళా వర్సిటికి అంతర్జాతీయ ఖ్యాతి తేవాలి
- మహిళాశక్తి సభలో సీఎం రేంవత్ రెడ్డి
- చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన
- ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సిఎం రేవంత్
- ్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితి పెంపు
- 15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం
- **ఇందిరాశక్తి సభలో సిఎం రేవంత్ ప్రకటన**



హైదరాబాద్,మార్చి8(ప్రజాజ్యోతి): ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొలగిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయించాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం.

మిగతా 2లో..




## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి

### అఖిలపక్ష భేటీలో డిప్యూటి సిఎం భట్టి పిలుపు

- రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చ
- ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం కీలక నిర్ణయాలు
- మొత్తం 28 అంశాలపై చర్చించి.. ప్రతిపాదనలు
- కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం
- అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా
- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది
- కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం
- మీ ఆహ్వానాన్ని మన్నించడలేక పోతున్నాం
- ముందస్తు కార్యక్రమాలతో అఖిలపక్షానికి రాలేం
- **డిప్యూటి సిఎం భట్టికి కిషన్‌రెడ్డి లేఖ**

హైదరాబాద్,మార్చి8(ప్రజాజ్యోతి): ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా

మిగతా 2లో..

## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

- నితిన గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తిచేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు

**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**




హైదరాబాద్,మార్చి8(ప్రజాజ్యోతి): రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం.

మిగతా 2లో..

## వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఎస్‌ఆర్‌ఎస్‌పీ కాలువలో పడ్డ కారు ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి**

**బతికి బయటపడ్డ భార్య**

వరంగల్,మార్చి8(ప్రజాజ్యోతి): జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడింది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం

మిగతా 12లో..

## రాష్టంలో మొదలైన విద్యుత్ కోతలు

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

హైదరాబాద్,మార్చి8(ప్రజాజ్యోతి): రాష్టంలోని పలు ప్రాంతాల్లో నిత్యం ఏదో ఒక చోట కరెంట్ కోతలు ఉంటూనే ఉన్నాయి. అదేదో నిమిషాల పాటు కాదు.. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. ఈ కారణంగా అటు అన్నదాతలు, ఇటు పరిశ్రమల వారితో పాటు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తీవ్రంగా స్పందించారు.

మిగతా 12లో..

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

### సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్

### రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,మార్చి8(ప్రజాజ్యోతి): పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్-2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ

మిగతా 12లో..

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

- కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి
- రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు వినతి
- కరీంనగర్-తిరుపతి మధ్య రోజూ రైలు నడపండి
- **రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి పొన్నం లేఖ**



హైదరాబాద్,మార్చి8(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు

మిగతా 12లో..




# డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ

## మౌలిక సదుపాయాల కల్పన కోసం 4,66,94,238 కోట్ల రూపాయలను మంజూరు: ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, మార్చి 8 (ప్రజాజ్యోతి):** నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సౌకర్యాల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి వెల్లడించారు. అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రొసీడింగ్స్ జారీ చేసిన తెలిపారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ చేకూరినట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ సభ్యులు మేఘారెడ్డి గారు పేర్కొన్నారు గత పదేళ్ల పాలనలో %దీ=బా% ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిందే తప్ప నిరుపేదలకు కేటాయించిన ఇండ్ల నాణ్యతలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు నిరుపేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో, విద్యుద్దీకరణ, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నివేదించిన అభ్యర్థన మేరకు స్పందించి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన 909 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 4,66,94,283కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఖిల్లా ఘణపురం మండలంలోని గార్లబండ తండా కు చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు కర్నే తండా షాపూర్ కు చెందిన 5 డబల్ బెడ్ రూమ్ లకు కోతులకుంట తండాకు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు మామిడిమాడ గ్రామానికి చెందిన 40 డబల్ బెడ్ రూములకు ముందరితండాకు చెందిన 15 డబుల్ బెడ్ రూమ్ లకు సల్కేలాపురం గ్రామానికి చెందిన 50 డబుల్ బెడ్ రూమ్ లకు తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 100 డబుల్ బెడ్ రూమ్ లకుపెబ్బేరు కు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా కు చెందిన 17 డబల్ బెడ్ రూమ్ లకు వనపర్తి పీర్లగుట్టకు చెందిన 144 డబల్ బెడ్ రూమ్ లకు పీర్లగుట్టకు చెందిన 150 డబుల్ బెడ్ రూమ్ లకు వనపర్తి రాజపేటకు చెందిన 96 డబల్ బెడ్ రూమ్ లకు వనపర్తి మండలం చిట్యాల కు చెందిన 294 డబులు బెడ్ రూమ్ లకు నిధులు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తూ నిధులు మంజూరు చేసిన మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## – ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మార్చ్ 08ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరమని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి అన్నారు.శు క్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ పట్టణంతో పాటు బిజినపల్లి, తెలకపల్లి మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 77 మంది బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకిత భావంతో పనిచేస్తుందని ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న సహాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా సంక్షోమ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందని ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధికి మద్దతు లభిస్తుందని,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే విధంగా రాష్ట్రంలోనే ఈ పథకం ప్రత్యేకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ కౌన్సిలర్లు,మండల నాయకులు, యువజన నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే మహిళలకు విముక్తి సాధ్యం

## – జిల్లా అధ్యక్షురాలు కందుకూరి వెంకటమ్మ




**నాగర్ కర్నూల్, మార్చ్ 8 ప్రజా జ్యోతి** రాజకీయ సమానత్వంతోనే మహిళలకు విముక్తి సాధ్యమని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లాఅధ్యక్షురాలు కందూరి వెంకటమ్మ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణ చారి భవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై వివక్ష చూపడం,మహిళా రిజర్వేషన్లను పెంచకపోవడం మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందాయని ఆడపిల్ల బయటికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేవరకు నమ్మకం లేదని, ఆడపిల్లఅర్ధరాత్రి బయట తిరిగినప్పుడే స్వాతంత్రం వచ్చినట్లని గాంధీజీ కలలు కన్నారని అన్నారు.రాజకీయాలలో అనేక రంగాలలో స్త్రీలకు పురుషులతో పాటు సమానమైన ప్రాతినిధ్యం లేకపోవడం నేటి ఆధునిక సమాజంలో స్త్రీల పట్ల చిన్నచూపు ఉండడం అసమానతలు రూపాన్ని గుణాన్ని కోల్పోకుండా ఉన్నట్లు కాపాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూన కురుమమ్మ, ఇందిరమ్మ,చంద్రకళ,మారేడు అనూష, బేబమ్మ,వరలక్ష్మీ,వరలక్ష్మి,ఎల్లమ్మ పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో మహిళా దినోత్సవం



**నాగర్ కర్నూల్,(టౌన్)మార్చి 08 ప్రజాజ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాధాకృష్ణ సేవాసదనలో మహిళా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్రాంత జడ్పీ సీఈఓ నాగమణి, విశ్రాంత ఎం.డి.ఓ ప్రమీలమ్మ, ఉపాధ్యాయురాలు శారదమ్మలను సత్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో పయనిస్తున్నారని అన్ని రంగాలలో వారి యొక్క ప్రాతినిధ్యం గతంలో కంటే మెరుగైనప్పటికీ ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని వారికి ఇచ్చిన రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అందజేసి వారి యొక్క భాగ్యస్వామ్యాన్ని మగవారితో ఉపయోగించుకున్న రోజు మహిళలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలు నాదయాడతారని, ఎక్కడ మహిళలను అవమానిస్తారు అక్కడ పనులన్నీ నిష్ఫలాలు అవుతాయని అన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సుధాకర్ రెడ్డి, వెంకటశెట్టి, వార్డెన్ చెన్నయ్య, పాండురంగయ్య, పాండు, ప్రభాకర్, వేణుగోపాల్, రాములు, జానకి రాముడు పాల్గొన్నారు.

# మహిళలు సాధికారత దిశ వైపు పయనించాలి

## – అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి





**నాగర్ కర్నూల్, మార్చ్ 8 ప్రజా జ్యోతి** మహిళలు సాధికారత దిశ వైపు నిత్యం పయనిస్తూ ఉండాలని జిల్లా అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధి శాఖ మహిళా ఉద్యోగులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి మాట్లాడుతూ మహిళలు సాధికారత దిశ వైపు నిత్యం పయనిస్తూ ఉండాలని మహిళలలో చైతన్యం,వారు అభివృద్ధి సాధించినప్పుడే సామాజిక బాధ్యత అభివృద్ధి దశలో పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వర్, శ్రీనివాసులు, ఆనంద్, పవన్, బాలయ్య, రాజేష్ కుమార్, శ్రీనివాసులు, మల్లికార్జున్, రాజేశ్వరి ,భాగ్యలక్ష్మి, మంజుల, నాగమణి, మానస, మహేందర్, ప్రవీణ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ సాధనే ఉమెన్స్ డే లక్ష్యం

# సమ సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




**అలంపూర్, మార్చి 08(ప్రజా జ్యోతి) :** సమాజంలో మహిళల సమానత్వ సాధనే అంతర్జాతీయ మహిళా దినోత్సవ లక్ష్యమని సమసమాజ సేవా ట్రస్టు సభ్యులు తెలిరు. అలంపూర్ పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం సమసమాజ సేవా ట్రస్టు కోశాధికారి ఏమెలమ్మా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సమాజ సేవకు అంకితమై వివిధ రంగాలలో పనిచేస్తున్న పదిమంది మహిళలను గౌరవిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే సత్కారాలు సన్మానాలకే పాలకులు పరిమితం చేశారని, ఆనాటి పోరాట స్ఫూర్తి మహిళలలో రాకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మహిళల సమానత్వం కోసం సాగిన పోరాటమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అన్నారు.1910 మార్చి 8న జర్మనీ దేశానికి చెందిన వీరనారి క్లారా జెట్కిన్ నాయకత్వన 130 దేశాల నుండి 15 వేల మంది మహిళలను న్యూయార్క్ లో సమావేశపరిచారని, నాటినుండి నేటి వరకు మహిళా హక్కుల సాధన కొరకు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న మహిళల సమస్యలు పరిష్కారం చేయడంలో పాలకులు చొరవ చూపడం లేదని అన్నారు. ఆనాడు పారిశ్రామిక విప్లవంలో కంపెనీలు కారా నాలు పరిశ్రమల్లో మహిళా కార్మికులతో వెట్టి చాకిరి చేయించారని గుర్తు చేశారు. మహిళలకు ఓటు హక్కు కల్పించాలని పనిగంటలు తగ్గించాలని పని ప్రదేశంలో భద్రత ఉండాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళల ప్రత్యేక సమస్యలను గుర్తించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా మహిళలు పోరాటం చేశారని తెలిపారు. మహిళల పోరాటాన్ని గుర్తించి ఆనాటి రష్యా, చైనా ప్రభుత్వాలు మహిళల సమస్యలు పరిష్కారం చేశారని గుర్తు చేశారు. 1975 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి మహిళా పోరాటాలను గుర్తించి 1975 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. నేటి సమాజంలో మహిళలపై హత్యలు అత్యాచారాలు లైంగిక దాడులు 250 శాతం పెరిగాయని వాటిని అరికట్టాలని కోరారు. మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఆనాటి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు మహిళలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, సమ సమాజ సేవా ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఈమెలమ్మ, సభ్యులు వెంకటరామయ్య సెట్టి, రమేష్, మద్దిలేటి, రాజు, నరసింహ, సయ్యద్ బేగం, మాబు సాబ్, ఆశన్న భరత్ జయన్న భారతి రూపప్రియ, మాధవి, లక్ష్మీకాంతమ్మ, విజయమ్మ, పద్మ, రంగా మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అందుల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన

## సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి మహిళ అధ్యాపక బృందం

– స్త్రీ లేనిదే జననం లేదు – శ్రీ లేనిదే ప్రపంచం లేదు

– బి స్త్రీ లేని దేశమంటూ లేదు – శ్రీ లేనిదే గమనం లేదు

– అమ్మ తమ పిల్లలు రూపం లేకున్నా

అంగవైకల్యంతో ఉన్న ప్రేమగా ప్రేమించేది మొదటిగా అమ్మ





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 08:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ మధులిక,గోవర్ధన్ రెడ్డి, మహిళ బృందం కలిసి కర్నూలు జిల్లా పసుపుల గ్రామంలో అమ్మ అందుల పాఠశాలను సందర్శించి పండ్లు,బిస్కెట్స్,స్వీట్స్ మరియు ఆర్థిక సహాయం అందజేత, శ్రీఎక్కడగౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారు అంటారు పెద్దలు అందుకనే స్త్రీ లేనిదే జననం లేదు స్త్రీ లేనిదే గమనం లేదు ఈ ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..చిన్నారులు మీఅందరిని ఇలా చూస్తా ఉంటే నాకు మాటలు రావడం లేదు అంటూ అంతకంటే అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న అందరూ కొన్ని బాధలు రాగానే బ్రతుకును చాలిద్దామనుకొని కొన్ని సంవత్సరాలు ఈజీవిత ప్రయాణంలో ప్రయాణించాల్సిన రోజును చేతులారా బ్రతుకులను చాలించుకుంటున్నారు అందుకుగాను మీ అందరితో ఇలా కలుసుకోవడం మీ అందరూ సమాజంతో పోటీపడి విద్యలోనూ ఉత్తమ ప్రదర్శన చేసి ఉద్యోగ రీతిలో కూడా పోటీపడు తున్నందుకుగాను సంతోషిస్తున్న గర్విస్తున్న అంటూ తెలిపారు, చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించిన తర్వాత వారికి పళ్ళు,బిస్కెట్స్,స్వీట్స్, కొద్ది మొత్తంలో ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నందిని కేని,సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ సంధ్య శ్రీనివాసరెడ్డి, శాంతినగర్ శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణ,ఆయా పాఠశాలల మహిళ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని

# జరుపుకున్న కాకతీయ పాఠశాల మహిళా మణులు

– మహిళ ఈ సృష్టికి మూలం – మహిళలు లేనిది జననం లేదు

–ఈ భూమి మీద అన్య దేవతలను పూజించాలంటే అది మహిళ వల్లనే అవుతుంది




**గద్వాల (ప్రజా జ్యోతి)** మార్చి 08:గద్వాల జిల్లా కేంద్రంలో కాకతీయ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో నృత్యాలతో కేక్ కటింగ్ లతో ఎంతో ఆహ్లాద భరితంగా పండుగ వాతావరణంతో మహిళా దినోత్సవాన్నిజరుపుకోవడం జరిగింది.మహిళలు అన్ని రంగాల్లో వారి ప్రాధాన్యతను చూపిస్తున్నారు ఇదే విధంగా ప్రతి ఒక్క మహిళ అన్నింటిలో రాణించాలి అని పాఠశాల డైరెక్టర్ సువర్ణ జోషి మరియు ప్రియాంక మహిళమనులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది,ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీమ జేమ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క మహిళలో తనకంటూ నిగుడు క్రితమైనసృజనాత్మకతను వెలికి తీసేలా తమ ఉనికిని చాటుకొనేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు నేటి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు ఆటలలో గెలిచిన మహిళలకు పాఠశాల డైరెక్టర్లు సువర్ణ జోషి మరియు ప్రియాంక కురువ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.



## సరస్వతి స్కూల్ని సందర్శించిన

# జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మర్చి 08:** అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ ను సందర్శించిన గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని మొదటగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ నందినీ కేని శాలువా బొకేతో స్వాగతం పలికారు.జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధ్యాపక బృందానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఏప్రభుత్వ ఉద్యోగంలో అయినా ప్రైవేటు ఉద్యోగస్తుల్లో పురుషులు మాత్రమే అధికంగా ఉండే వాళ్ళు కానీ ఈనాడు అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు.మహిళా ఉపాధ్యాయురాలను చూస్తూ ఉంటే చాలా ఆనందం అనిపిస్తోంది మీరు వేసే అడుగు మీరు చూపే దారి విద్యార్థులకు సూచన విధంగా ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో కూడా వృధా కాదని నేను భావిస్తున్నాను అని అన్నారు.మరియొకసారి మహిళసోదరీమణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు.ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ నందిని కేని, మరియు పాఠశాల మహిళ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మోగి పురుగు నివారణ బాయర్ కంపెనీ వారి బికోటాతో సాధ్యం

* క్షేత్ర ప్రదర్శన ను పరిశీలించిన వరంగల్, హనుమకొండ జిల్లాల ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.



**దామెర, మార్చి 8, (ప్రజాజ్యోతి):** మోగి పురుగు నివారణ బాయర్ కంపెనీ వారి బికోటా తో సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలం పసరగొండ గ్రామంలో క్షేత్ర ప్రదర్శన ను పరిశీలించారు. వరంగల్ జిల్లాలో బాయర్ కంపెనీ వారి నూతన ఉత్పాదన అయినటువంటి బికోట పై క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ క్షేత్ర ప్రదర్శన కి సుమారు 50 మంది డీలర్లు మరియు డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో రైతు వారి పద్ధతి అదే విధంగా బాయర్ కంపెనీ వారి బికోట వాడిన పద్ధతినీ పరిశీలించారు. డీలర్లు నేరుగా పొలం లోకి దిగి స్వయంగా చెప్పినది ఏమిటంటే , బికోట వాడిన పొలంలో మోగి పురుగు లేదని, పిలికలు అధికంగా అభివృద్ధి చెందాయని పచ్చదనం ఉందని, దృఢమైన వేరు వ్యవస్థ గాని, రైతు పద్ధతి కంటే బికోట వాడిన దానిలో చాలా దృఢంగా ఉందని డీలర్లు స్వయంగా చెప్పారు. ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్, హనుమకొండ జిల్లాల ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ కొత్త ఉత్పాదన వస్తున్నందున మోగి పురుగు కంట్రోల్ బాగుందని, ఇలాంటి కొత్త ఉత్పాదన వస్తున్నందున రైతులు వాడుకొని తమ యొక్క పొలంలో మోగి పురుగును తగ్గించుకొని అధిక దిగుబడులో పొందాలని రైతులకు తెలియజేశారు. ఇదే సమయం లో బికోట 5 కేజి లు ఎకరానికి మరియు బికోట పనిచేయు విధానం పై కంపెనీ ప్రతినిధులు పి. నారాయణ రెడ్డి మరియు సి. సి.యం జి. సతీష్ వివరించారు. దీనిని నేరుగా పరిశీలించినటువంటి డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ టి ఆశోక్ రెడ్డి, నవత ఆగ్రో కెమికల్స్, ఎస్ నరేంద్ర కుమార్, నాగేంద్ర ఏజెన్సీస్ జి హేలేందర్ రెడ్డి తో పాటు వరంగల్ నర్సంపేట, స్టేషన్ ఘణపూర్ డీలర్లు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి వందనం

* కాంగ్రెస్ మండలాధ్యక్షులు మహేందర్ రెడ్డి



**హసన్ పర్తి, మార్చి-08(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాగారం గ్రామపంచాయతీ కార్యదర్శి. ఏఎన్ఎం. ఆశా వర్కర్లను. మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలను సన్మానించిన హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి మహేందర్ రెడ్డి గారు ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామపంచాయతీ కాంటెస్ట్ అభ్యర్థి. చంద్రరాజు సంతోష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హసన్ పర్తి, మార్చి-08(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు మరియు హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి. వెంకట్రాం నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పెంబర్తి గ్రామంలో రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు. తాళ్లపల్లి రమేష్, మాజీ సర్పంచ్ మండల మహిళా అధ్యక్షురాలు జోరుక పూల,మాజీ ఉపసర్పంచ్ లు సుధాకర్ సునీల్, గ్రామ సీనియర్ నాయకులు సునీల్,దేవరాజ్,సాంబయ్య, గోపాల్,తిరుపతి, మహేందర్,స్వామి,రాజబాబు,రంజిత్, విజయ్, సుజిత్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌరం.చరణ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా చీరల పంపిణీ



**హసన్ పర్తి, మార్చి-08(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో శ్రామీక మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించుకొని 35 మంది మహిళలకు చీరల పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యాక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శులు మేకల అనిత,చుంచు నరేష్,లత,మరియ తదితరులు పాల్గోన్నారు.

# హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా జాతీయ మహిళ దినోత్సవం



**హసన్ పర్తి, మార్చి-08(ప్రజాజ్యోతి):** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్ పర్తి మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుక. పూల మరియు మండల మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల.స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక.సరళ మరియు 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ద్యానోత్సవం విజయవంతం చేయాలి..

**ఆత్మకూరు, మార్చి 8 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో రేపటి (సోమవారం) నుండి శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ సంస్థ ఆధ్వర్యంలో ద్యానోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మాధవిలత, చంద్రమౌళి తెలిపారు. మండల కేంద్రము లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధ్యానం తో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది అన్నారు.సోమవారం నుండి బుదవారం వరకు సాయంత్రం ధ్యానం అభ్యాసం చేయించడం జరుగుతుందని అన్నారు. వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయం వంతం చేయాలని నిర్వాహకులు కోరారు. 15 సంవత్సరాలు దాటిన వారు వీణ్ ద్యానోత్సవంలో పాల్గొనవచ్చని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర మిషన్ సభ్యులు సత్యనారాయణ, శశిధర్,ఉప్పలయ్య, పద్మావతి,ప్రకాష్, టింగిలికారి సత్యనారాయణ, నాగబండి శివప్రసాద్, కరివేద సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది




**ఆత్మకూరు, మార్చి 8 (ప్రజాజ్యోతి):** బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో వివిధ కారణాలతో చనిపోయిన కుటుంబాలను పరామర్శించారు. బత్తిని అశోక్ గారి తల్లి బత్తిని లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందినారు.

మరియు ఒగ్గు కళాకారుడు చిట్టి లింగయ్య గారి తండ్రి ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందిన ఆ కుటుంబాలను ఓదార్చి నివాళులు అర్పించినారు. ఎమ్మెల్యే తో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాజు, మాజీ ఎంపీటీసీ వరుణ్ గాంధీ, పెంచికలపేట గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమూర్తి, యూత్ నాయకులు మంగరాజు, సీనియర్ నాయకులు అర్షం అశోక్, కృష్ణంరాజు, మందపల్లి శీను, మంగ లింగయ్య, మంగ రాజయ్య, ముదిగిరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిస్నీల్యాండ్‌లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం



**దామెర, మార్చి 8 (ప్రజాజ్యోతి):** డిస్నీల్యాండ్ లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శనివారం దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో ఉన్నత పాఠశాలలో ఎంతో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ శ్రీమతి బాలుగు శోభారాణి మాట్లాడుతూ.. పూర్వకాలంలో మహిళలు ఇంటి గడప దాటి బయటకు వచ్చే వారు కాదని, చదువులో వెనుకబడి ఉండేవారని కానీ ప్రస్తుత తరుణంలో స్త్రీలు బాగా చదువుకొని విద్యా, వైద్య, వైమానిక, రక్షణ, శాస్త్ర,సాంకేతిక మరియు క్రీడా రంగాలతో పాటు అనేక రంగాలలో ముందున్నారని, రాణి రుద్రమ దేవి పాలించిన నేలపై మనం జన్మించడం మన అదృష్టమని, మహిళ అబల కాదు సబల అని నేటి బాలికలు ధైర్యంగా ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 20 మంది ఉపాధ్యాయినిలు, 260 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు తోటి విద్యార్థినులను రంజింపచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, డైరెక్టర్లు దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ గార్లు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మహిళా డైరీలో ఘనంగా మహిళా దినోత్సవం



**భీమదేవరపల్లి మార్చి 8 ప్రజా జ్యోతి....** ముల్కనూర్ మహిళా డైరీలో ఘనంగా మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 సందర్భంగా డైరీ అధ్యక్షురాలు అధ్యక్షత న కార్యక్రమం ఏర్పాటు చేయండం జరిగింది. ఈ కార్యక్రమం లో సమితి స్థాయిలో అత్యధికంగా పాలు సరఫరా చేసిన సభ్యులకు (2023-24) బహుమతులు అందజేశారు. గోపాలపురంలోని శ్రీ మల్లికార్జున డైరీ ప్రొడక్ట్స్ యజమానురాలు గుజ్జేటి సరిత ప్రతిరోజు 200 లీటర్ల చొప్పున సంవత్సరానికి 24,000 లీటర్ల పాలను డైరీకి సరఫరా చేస్తూ గేద పాలు, ఆవు పాల సరఫరాలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు గుజ్జేటి సరితను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతు తన భర్త రమేష్ చందర్ ప్రోత్సాహం, డైరీ ఫామ్ లో పనిచేస్తున్న సిబ్బంది సహాయ సహకారాలు, గోపాలపురం మిల్క్ కౌంటర్ కార్యదర్శి కత్తి స్రవంతి అందిస్తున్న సహాయ సహకారాలతో ఇంత ఉత్పత్తి సాధ్యపడింది అని అన్నారు. ఈ సందర్భంగా ములుకనూరు డైరీ చరిత్ర, పనిచేసే విధానం, అందిస్తున్న సేవలు తెలిపే కొత్త గా తయారు చేయించిన డైరీ బ్రోచర్ ను డైరీ అధ్యక్షులు బుర్ర ధనశ్రీ ఆవిష్కరించారు. డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, డైరీ పాలకవర్గం,డైరీ జనరల్ మేనేజర్ మార్పటి భాస్కర్ రెడ్డి డైరీ మహిళా సిబ్బంది 4 గురికి పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమం లో డైరీ పాలకవర్గం పింగిలి రజిత , రజిత ములుకనూర్ ,కొండం సుజాత ,సులోచన , సుజాత, వీర్లగడ్డతండా, శోభారాణి , జంపాల రాజేశ్వరి,రజిత, రత్నగిరి రమాదేవి , అరుణలతోపాటు డైరీ మహిళా సిబ్బంది , సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలతో మహిళా కార్మికులకు సన్మానం



**హసన్ పర్తి, మార్చి-08(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి 66వ డివిజన్ గ్రామపంచాయతీ వద్ద మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చేనేత వస్త్రాలు అందజేసి, స్వీట్లు పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ కురుమూర్తి శివకుమార్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడు సుమన్, ఆర్మీ శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి దాట్ల సునీల్,పెద్దమ్మ కుమారస్వామి, శీలం బిక్షపతి,మహిళా మోర్చా నాయకులు గుడిశాల లలిత, మీసర కొండ సాంబయ్య, రాజేందర్,కుంభకర్ సాయి, శివకృష్ణ,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

**భీమదేవరపల్లి మార్చి 8 ప్రజా జ్యోతి...** నేటి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ కోరారు.శనివారం ముల్కనూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ స్థానిక ప్రజా గ్రంథాలయం లో ఆదివారం 9 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఎన్ఎస్ఎస్ , రెడ్ క్రాస్ వారి పర్యవేక్షణలో మండలంలోని ఆరోగ్యవంతులైన యువతీ యువకులు తమ యొక్క రక్తం దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు పునర్జన్మ ఇవ్వండి .సమాజానికి ఎంతో ఉపయోగపడే ఇట్టి కార్యక్రమాన్ని యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆదర్శంగా నిలవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ కోరారు. రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం చేయి చేయి కలుపుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**రాయపర్తి, మార్చి 8 ,ప్రజా జ్యోతి.** లహరి పబ్లిక్ స్కూల్ రాయపర్తిలో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు.స్త్రీలు సమాజంలో సమానత్వం ,విద్య ,వైద్యం, రాజకీయ ,ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక ,సాంకేతిక, ఆధ్యాత్మిక రంగాల్లో ఉన్నత స్థితి పొందుతూ, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, నిన్నటి సమాజాన్ని రేపటి అభివృద్ధికి మారుపేరుగా మార్చగలిగే స్త్రీమూర్తులందరికీ మరియు మహిళా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలను లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తి కరస్పాండెంట్ తంగెళ్ళ రవిచంద్ర తెలిపారు. లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా ,శాస్త్ర, సాంకేతిక రంగాల్లోనూ చేసిన అమోఘమైన సేవలను కొనియాడారు. హక్కులను సాధించుకుంటూనే తమ బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయిను లందరినీ పూలమాల, మెమెంటో ,శాలువా లతో ,ఘనంగా సత్కరించి సన్మానం చేసినారు .తదుపరి పాఠశాల విద్యార్థినిలు రాజేశ్వరి ,నిధి శ్రీ, ఆయేసా,మహిన్, నక్షత్ర ,కీర్తి ,నవ్య శ్రీ, లు నృత్య ప్రదర్శన గావించి పలువురి చే అభినందనలు పొందినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తంగేళ్ల రవిచంద్ర , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తంగెళ్ళ ఉమాదేవి, ఉపాధ్యాయినీలు సబితా, అనురాధ, అన్నపూర్ణ, స్వర్ణలత, భాగ్యలక్ష్మి, జ్యోతి ,స్వాతి, శ్వేత, పూజ ,స్రవంతి ,జరీనా, తదితరులు పాల్గొన్నారు.




# ముల్కనూర్ సొసైటీ ఉద్యోగులకు వైద్య పరీక్షలు, ఎయిడ్స్ పై అవగాహన



**భీమదేవరపల్లి మార్చి 08 ప్రజా జ్యోతి:** ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయమని, 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మిషన్ ఫస్ట్ 95 కాంపెయిన్ లో భాగంగా ముల్కనూర్ సహకార గ్రామీణ సొసైటీ ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ముల్కనూర్ సొసైటీలో పనిచేస్తున్న 110 మంది సిబ్బందికి హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిడ్స్‌కు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకోవడం, నివారించడం, పరిష్కరించడంలో ఎయిడ్స్ విద్య యొక్క ప్రాముఖ్యత ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా గుర్తించబడినదన్నారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక పిహెచ్సి వైద్యులు డాక్టర్ ప్రదీప్ రెడ్డి, సూపర్వైజర్ రాజయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజు, ప్రభుత్వ మేటర్నిటీ ఐసీటీసీ కౌన్సిలర్ ఆకుల మహేందర్, వైఆర్ జి కేర్ ఎల్ డబ్ల్యూ ఎస్, సి ఎల్ డబ్ల్యూ లలిత సొసైటీ సిబ్బందికి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది క్యాంపు నిర్వహణకు సహకరించిన సొసైటీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దామెర ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




**దామెర, మార్చి 8 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ దామెర సెక్టార్, దామెర గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు సూపర్వైజర్ జే రాణి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాణి మాట్లాడుతూ .. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణిస్తున్న.. వారికి ఎదురవుతున్న సవాల్లను అధిగమించి ముందుకు వెళ్లే వారే విజయ శిఖరాలు చేరుకుంటారని ప్రతి మహిళ తనను, తన కుటుంబాన్ని తన వృత్తిని బ్యాలెన్స్ చేసుకొని వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజాభివృద్ధి కోసం ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేషంగా కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అంగన్వాడీ చిన్నారులకి , మహిళలకు మిఠాయిలు తినిపించి భవిష్యత్ తరాలకు మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామెర సెక్టార్ సూపర్వైజర్ రాణి అంగన్వాడి టీచర్స్ వనజ, గౌరీ, రమ, కోమల, ఆశా కార్యకర్తలు శైలజ సుజాత, లీలా రాణి, కవిత , శ్రీదేవి, పంచాయతీ సిబ్బంది రమ, సంగీత, శైలజ, హిమా, స్వర్ణ లత, అంగన్వాడి ఆయా లు విజయ, సుభద్ర, నిర్మల, కొమరమ్మ , పద్మ ,తల్లులు అంగన్వాడి చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ఏకశిల ప్రైమ్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**దామెర, మార్చి 8 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో మగవారితో పాటుగా మహిళలు కూడా కుటుంబ వ్యవహారాల్లో పాలు పంచుకుంటూ, బాసటగా నిలుస్తున్నారు. మహిళలు కూడా అన్ని రంగాలలో ముందుండి అరుదైన విజయాలు సాధిస్తున్నారు. స్త్రీ లేనిదే ఈ సృష్టికి మూలం లేదు, కావున నేటి సమాజంలో మహిళలను గౌరవించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, ఇలాంటి నైతిక విలువలు పాఠశాల దశ నుంచి నేర్పించాలని, అందరూ మహిళలను గౌరవించాలని తెలియజేశారు. పాఠశాల మహిళా ఉపాధ్యాయునిలకు శుభాకాంక్షలు తెలియజేశారు, మహిళా టీచర్లు అందరూ ఆట పాటలతో వినూత్నంగా అలరించినదుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్, మరియు మహిళా ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు చట్టాలు ఉన్నాయి

- మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
- జడ్జిలు సురేష్, భవ్య
- కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కోదాడ టౌన్, మార్చి 8 ( ప్రజా జ్యోతి):
మహిళల రక్షణకు చట్టాలు ఉన్నాయని మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్,జూనియర్ సివిల్ జడ్జి భవ్య లు అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్





ఆధ్వర్యంలో కోదాడ కోర్టు హాల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మహిళల పట్ల అఘాయిత్యాలు జరగకుండా వ్యక్తుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలన్నారు. సమాజ సంక్షేమం సమాజ గమనం స్త్రీ తోనే ముడిపడి ఉందన్నారు. మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి అధ్యక్షతన జూనియర్ సివిల్ జడ్జి భవ్య కు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ధనలక్ష్మి హేమలత రమాదేవి రజని బాదేదుర్గ శిల్పా సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య,ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ భవన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కోదాడ టౌన్, మార్చి 8 (ప్రజా జ్యోతి):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో సంఘ మహిళా కార్యదర్శి భ్రమరాంబ అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ



హోదాల్లో స్థిరపడిన మహిళలకు సంఘ అభివృద్ధి కోసం కృషి చేసిన మహిళలను గుర్తించి ఘనంగా సన్మానించారు. కాగా ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పాల్గొని మాట్లాడారు.నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆడ, మగా అనే వివక్ష చూపకుండా పెంచాలని అన్నారు. ఓర్పు, సహనం మహిళలకు వరం లాంటిది అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతలు చూపి పిల్లలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, మహిళలు చందా నిర్మల,లక్ష్మీ సామ్రాజ్యం, శోభారాణి,మణెమ్మ,అక్కమ్మ, మాధవి, విజయలక్ష్మి, వీరమని తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

మహిళా పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం

నాంపల్లి,మార్చి,08(ప్రజాజ్యోతి):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నాంపల్లి మండల కేంద్రంలోనీ స్థానిక పోలీస్ స్టేషన్ మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాంపల్లి సీఐ అనంతుల నవీన్ కుమార్, ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు ఆద్వర్యంలో మహిళా పోలీస్ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అలాగే గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడం గర్వకారణం అని అన్నారు. మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు పలువురు పాల్గొని విజయవంతం చేశారు.



## మహిళల అభివృద్ధి, సాధికారితే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది...!

- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- మహిళా దినోత్సవ వేడుకలు వెళుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, మార్చి 08,( ప్రజాజ్యోతి ):
రాష్ట్రంలో మహిళల అభివృద్ధి సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వంపనిచేస్తుందన్నారు మిర్యాలగూడఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్).అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా దినోత్సవ వేడుకలకు వెళ్తున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, లాంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది అన్నారు. ఇందిరమ్మ పాలనను మరిపించేలా రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తుందన్నా రు. ఈ కార్యక్రమానికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ), స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండియూసుఫ్, మెప్మా అధికారి బక్కయ్య, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివా స్,తాజా మాజీ



కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జామియా ఇస్లామియా అరేబియా పాఠశాల లో మహిళా దినోత్సవ వేడుకలు

భువనగిరి,మార్చ్ 8 (ప్రజాజ్యోతి)

మార్చి 8 మహిళా దినోత్సవ సందర్భంగా,మౌలానా అబుల్ కలాం ఆజాద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లోనిఖాదిం జామియా ఇస్లామియా అరబియా పాఠశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి పిల్లలకు పరీక్ష ప్యాడ్లు స్నాక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ఎండి ఖాలేద్ అహ్మద్,న్యాయవాది మాట్లాడుతూ సమాజంలో మహిళలకు ఎంతో ఉన్న తమైన స్థానం ఉందని ప్రతి రంగంలో ముందు ఉండి నడుపుతున్నారని రాజకీ యాలలో,కూడా మహిళలు తమ సత్తా చాటుతున్నారే అన్నారు. అదేవిధంగా ఇ కాలంలో ముస్లిం మహిళలు కూడాతమ ప్రతిభ,చాటుతున్నారని యూపీఎస్సీ పరీక్షల్లో సల్తనత్ పర్వీన్ మోసిన బేగం ఉన్నత ర్యాంకులు సాధించారని క్రీడల్లో కూడా తెలంగాణకు చెందిన మహిళ నికత్ జరీన్ రాణిస్తుందని అన్నారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ద్వారా మహిళలకు చట్టసభల్లోఅవకాశాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో మదర్స కమిటీ అధ్యక్షులుమహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ మదర్సాలో మగ పిల్లలతో పాటు ఆడపి ల్లలను కూడా చదువులు ఎంతో,రాణిస్తున్నారని ఆయన అన్నారు.మొదటిసారి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా




ఆనందంగా ఉన్నదా అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు ముష్టాక్ చౌదరి. అతాఉర్ రెహమాన్.ముస్తఫా ఖాద్రి ఇక్బాల్ అహ్మద్.రహీముద్దీన్. అబ్దుల్ మతిన్ సాదక్ అలీ. సుజావుద్దీన్ చౌదరి. ఇబ్రహీంబియా బాని. తదితరులు పాల్గొన్నారు.

## చిత్రయాలలో దొంగల బీభత్సం..

- పట్టపగలే రెండిళ్లలో చోరీ..
- కష్టపడిన సొమ్మంతా దొంగల పాలు...
- వరుస దొంగతనాలతో భయభ్రాంతులకు గురవుతున్న గ్రామ ప్రజలు
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు..

దేవరకొండ మార్చి 8 (ప్రజా జ్యోతి )

చందంపేట మండలం చిత్రయాలా గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకే రోజు ఎదురెదురుగా ఉండే రెండు ఇండ్లలో



దొంగతనానికి ఒడిగట్టారు వరుస దొంగతనాలతో దొంగలు దొంగతనం చేస్తూ గ్రామ ప్రజలను హ డలెత్తిస్తున్నారు రాత్రి పగలు అనే తేడా లేకుండా బీభత్సం సృష్టిస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే దొంగతనం జరిగి మరిచేలోపే మళ్ళీ అదే బజార్లో దొంగతనం చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు వివరాల్లోకెళ్తే చిత్రల గ్రామానికి చెందిన అప్పల చిన్న జయమ్మ వైఫ్ ఆఫ్ రాములు, మరియు కుంభం లక్ష్మమ్మ, రోజు మాదిరిగా దినసరి కూలీ చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. దినసరి కూలి కోసం వెళ్లడంతో ఎదురెదురుగా ఉన్న ఈ రెండిళ్లలో దొంగలు పడి తలుపులు పగలగొట్టి ఇండ్లలోకి చొరబడ్డారు అప్పల చిన్న జయమ్మ ఇంట్లో ఉన్న మూడు తులాల బంగారం,



7000 నగదు దోచుకెళ్లారు అలాగే ఎదురుగా ఉన్న కుంభం లక్ష్మమ్మ ఇంట్లో చొరబడి 20 తులాల వెండి దోచుకెళ్లారు. శు క్రవారం పట్టపగలు జరగడంతో రాత్రి పగలు తేడా లేకుండా దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఎన్నోసార్లు దొంగతనాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు చోరీ జరిగిన అప్పల చిన్న జయమ్మ, కుంభం లక్ష్మమ్మలు కష్టపడి సంపాదించిన సొమ్ము అంతా దొంగల పాలు కావడంతో కన్నీరు మున్నీరయ్యారు. చోరీ జరిగిన తమ సొమ్మును ఇప్పించి మాకు న్యాయం చేయాలని కోరారు.ఇప్పటికైనా గ్రామాలలో జరిగే దొంగతనాలను అరికట్టాలని అలాగే పోలీస్ భద్రతను ఏర్పాటు చేసి ప్రజలకు భరోసా కలిగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.. వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ

కోదాడ రూరల్ మార్చి 8 (ప్రజాజ్యోతి)
మహిళా దినోత్సవం సందర్భంగా కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డికి అభినందనలు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శనివారం మహిళా దినోత్సవ పురస్కరించని టీఎన్జీవో నాన్ గెజిటెడ్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు నిత్యం సవాళ్లతో కూడుకున్న శాఖలో మహిళా ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. మహిళలు పోలీసు శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ఎదగాలన్నారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి మాట్లాడుతూ. మహిళలు లేకుంటే ఈ సృష్టి లేదని ఓర్పుకి నేర్పుకి మానవత్వానికి ఆదర్శం మహిళలే అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి చరవాణి ద్వారా మహిళలకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ జానిమియా, దున్న శ్యామ్, కోదాడ పట్టణ టిఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు, గడ్డం చిరంజీవి, సిహెచ్ పద్మ, కోశాధికారి రాధిక, కేంద్ర సంఘ సభ్యులు పోటు



వెంకటేశ్వరరావు, టీఎన్జీవో ఇరిగేషన్ శాఖ జిల్లా అధ్యక్షులు భూపతి వెంకటయ్య కార్యదర్శి నందిపాటి రవి, వివిధ యూనిట్ల నుంచి సంఘ యొక్క సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా పారిశుద్ధకార్మికులకు సన్మానం

అడ్డగూడూర్ మార్చి 8 (ప్రజా జ్యోతి)


అడ్డగూడూరు మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులుగా సేవలందిస్తున్న మహిళలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి, మాట్లాడుతూ సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం



పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తి, ఆమె లేనిదే సృష్టి లేదు, ఆమె లేనిదే గమనం లేదు, మన పుట్టుకకు, ఉనికికి మూలమైన మహిళలను గౌరవిద్దాం. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళలకు మనవంతుగా ఊతమిద్దాం. సమాజ శ్రేయస్సులో భాగస్వామ్యం అవుతున్న మహిళ మూర్తులను మహిళా దినోత్సవం రోజు సన్మానించుకోవడం సంతోషకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూల పెళ్లి సోమిరెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి రమేష్, తుంగతుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు కప్పల రాజేష్, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేష్, అడ్డగూడూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి రమేష్,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి అనంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుప్పతి మధు అడ్డగూడూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు గండేల రవి , చిన్నం తిరుమలేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్లో ఆరో తరగతి ప్రవేశాలకు ఈ నెల 16న ప్రవేశపరీక్ష

- ప్రిన్సిపల్ బి.జాను నాయక్



మిర్యాలగూడ, మార్చి 08,( ప్రజాజ్యోతి ):
తెలంగాణ రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను ఈ నెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అవంతీపురం గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బి జాను నాయక్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవంతిపురం గిరిజన గురుకుల కళాశాలలో పరీక్ష నిర్వహించబడు తుందని, ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుందన్నా రు. విద్యార్థుల హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుండి వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయ న్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కోదాడ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కోదాడ టౌన్, మార్చి 8 (ప్రజా జ్యోతి):





కోదాడ పట్టణంలోని ప్రభుత్వ రంగ బ్యాంక్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు బ్రాంచ్ మేనేజర్ సంపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా ఖాతాదారులను, సమాజంలో ప్రజలకు సేవ చేసే మహిళలను గుర్తించి శాలువాతో ఘనంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజియన్ లో ఉన్న 41 బ్రాంచ్ లలో కోదాడ బ్యాంకు పూర్తి మహిళా బ్యాంకు గా ఖాతాదారులకు సేవలు అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లర్కు ప్రసన్న బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం

కోదాడ టౌన్, మార్చి 8 (ప్రజా జ్యోతి
అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ముకుందాపురంలో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో బ్రాంచ్ మేనేజర్ సంపూర్ణ అన్నదాన






కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ బ్రాంచ్ పూర్తిగా మహిళా బ్యాంకు గా ఖాతాదారులకు సేవలందిస్తున్నదని మహిళా దినోత్సవం రోజున అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లర్కు ప్రసన్న వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి !

– రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు!



(ప్రజా జ్యోతి)ఆర్ సి మార్చ్ 08 బీర్కూర్. బీర్కూరు మండల కేంద్రంలో,వారం రోజుల క్రితం విద్యుత్ ఘాతంతో దళితవాడలో మూడు పెంకుటిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయి, రోడ్డును పడ్డ బాధితులను ఆదుకోవడానికి మానవతా దృకృథంతో మాజీ మంత్రి మాజీ శాసనసభపతి ప్రస్తుత %మీూా% పోచరం శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచరం భాస్కర్ రెడ్డి శనివారం అగ్ని బాధిత కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సాయం అందించారు ఒక్క ఒక్కరికి 10000 ఆర్థిక సహాయం చేసినారు ముగ్గురి కుటుంబ లకు ఇందిరమ్మ ఇళు నిర్మించి ఇస్తాను అని భరోసా కల్పించారు.. బాధితులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటామని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో 50 మంది %ంఫ% మాల కుల పెద్దలు మరియు బీర్కూర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శామల, మియపురం శశికాంత్, మాజీ ఎంపీటీసీ సందీప్, విజయ్ ప్రకాశ్, యమా రాములు ,అవారి గంగారాం సంబు రాజు పటేల్, అరిఫ్, లయాక్ ,మన్నా న్, లాడగం గంగాధర్ ,సానేపు గంగారాం ,కొరిమే రఘు బస్వంత్ ,యూవకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన ముత్యము, వాసవి పాఠశాల విద్యార్థిని!

– ఈనాడు ప్రతిభ పాఠవ పోటీల్లో జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి!



(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 08 బాన్సువాడ. విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికి తీయడానికి ఈనాడు సంస్థ నిర్వహించిన ప్రతిభ పాఠవ పోటీల్లో బాన్సువాడ వాసవి హైస్కూల్ విద్యార్థిని మెరిసింది. ఇటీవల ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పాఠవ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులకు శనివారం నిజామాబాద్ నిషిత డిగ్రీ కళాశాలలో పోటీలు నిర్వహించారు. ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీల్లో బాన్సువాడ వాసవి హైస్కూల్ కు చెందిన విద్యార్థిని యండమూరి తపస్వి 'మానవ సంబంధాలు.. విలువలు'పై ఆంగ్లంలో విపులంగా ఉపన్యాసం చేసి జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికైంది. హైదరాబాద్ లోని రామోజీ ఫిలిం సిటీలో జూన్ లో నిర్వహించే పోటీల్లో పాల్గొననుంది. జిల్లాస్థాయి పోటీల్లో బహుమతి అందుకొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల వాసవి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. తపస్వి మాట్లాడుతూ గురువుల ప్రోత్సాహంతోనే. వాసవి పాఠశాల గురువుల ప్రోత్సాహంతోనే చదువుల్లో రాణిస్తూ ఉపన్యాస పోటీల్లో బహుమతి అందుకోవడం ఆనందంగా ఉందని. పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను అర్థమయ్యేలా బోధించడమే కాకుండా జనరల్ నాలెడ్జ్ పై అవగాహన కల్పిస్తున్నారన్నారు.మా వాసవి పాఠశాల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని. చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణించడానికి చక్కటి తర్ఫీదునిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ప్రిన్సిపల్ శ్వేత మాట్లాడుతూ, మా వాసవి పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని విభాగాల్లో నైపుణ్యం సాధిస్తున్నారన్నారు. ఈనాడు నిర్వహించిన ప్రతిభ పాఠవ పోటీల్లో ఉమ్మడి జిల్లాస్థాయిలో పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని తపస్వి ద్వితీయ బహుమతి సాధించడం గర్వంగా ఉందని. పాఠశాల బాలబాలికలందరూ చదువుల్లో రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకరావడం గర్వంగా ఉందన్నారు.

## పోలీసు శాఖ కే ఆదర్శంగా సీఐ గడ్డం మల్లేష్ సేవలు

– అభినందించిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (ఫీక్కి) ప్రత్యేక జ్యూరీ అవార్డును తెలంగాణ రాష్ట్రం నుండి అందుకున్న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో సీఐ గా నిధులు నిర్వహిస్తున్న గడ్డం మల్లేష్ ను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ కే సిఐ మల్లేష్ సేవలు ఆదర్శంగా నిలిచాయని,క్రైమ్ ఫ్రీ ఇండియా ఛానల్ ద్వారా సైబర్ నేరాలకు గురికాకుండా అవగాహన, నూతన చట్టాలను గురించి వివరిస్తూ ఎంతో విలువైన సమాచారాన్ని సమాజానికి అందజేయడం జరిగిందని అన్నారు.మరిన్ని ఉన్నత అవార్డులు భవిష్యత్తులో ఉండాలని ఆకాంక్షించారు.

## గుండారం చెరువుల నుండి అక్రమంగా నీటి తొలగింపు

– చేపల మృతి, చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల విజ్ఞప్తి



రాజంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని గుండారం గ్రామ పరిధిలోని ఈదుల చెరువు, ఎల్లాక్క చెరువు, కాముని చెరువు, భీమక్క చెరువుల నుండి మోటర్లు అమర్చి అక్రమంగా నీటిని తీసుకుంటుండడంతో చెరువుల్లోని చేపలు మృత్యువాత పడుతున్నాయి. ఈ నేపథ్యంలో, గుండారం మత్స్య పారిశ్రామిక సంఘం ప్రతినిధులు శనివారం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ అక్రమ నీటి సరఫరాపై ఇప్పటికే రెవెన్యూ, ఇరిగేషన్, ట్రాన్స్కో అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు మత్స్యకారులు తెలిపారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో, తాహసిల్దారును కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువుల నీటిని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసేందుకు గ్రామ మత్స్య పారిశ్రామిక శాఖ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక మత్స్యకారులు, రైతులు ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని చెరువుల నీరు సురక్షితంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి అందజేత




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (సదాశివ నగర్) మార్చి 8. భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన సదాశివనగర్ పి ఆర్ టి యు అసోసియేట్ ప్రెసిడెంట్ హనుమంతుల బాలకిషన్ సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా హనుమంతోల బాల్ కిషన్ టిచర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు బాగా చదివి ఎగ్జామ్స్ మంచిగా రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు వివిధ పనుల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయం




జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి ప్రమీల

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8. పేద మహిళలను గుర్తించి వారికి చేతి కలలైన కుట్టుమిషన్, మగ్గం వర్క్ తదితర పనుల్లో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి ప్రమీల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళ ఎన్జీవోఎస్ లు వివిధ రంగాల్లో చేస్తున్న కృషిని గుర్తించి ఆ మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పేద మహిళలకు కుట్టు మిషన్లు, మగ్గం వర్క్ నేర్పించడంతోపాటు చలికాలంలో రోడ్లపై నివసిస్తున్న వారికి దుప్పట్ల పంపిణీ, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో 10 బై 10 సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు అని అందులో భాగంగా శూన్య శంకర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సోనియాశంకర్ను మెమెంటో్తో సత్కరించడం జరిగిందన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళలను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 8. కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకేటి సుదర్శన్ రావు ఆయన సతీమణి యమునాబాయితో కలిసి మహిళ ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారని వారిని గౌరవించడం మన సంప్రదాయంగా భావించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఇస్రోజివాడి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి దుబ్బాక కల్పన, వ్యవసాయ అధికారి నాంపల్లి దేవేంద్ర, ఉపాధ్యాయురాలు వేద రజని, బైరం రజిత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బండి కృపారాణి, మాదాని భాగ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు బొకేటి రోహిణి, కొత్త యశోద, మహిళా సంఘం కార్యదర్శి లు దుబ్బాక సవిత, ఎండి సమీరా, డ్వాక్రా సంఘాల సీఏ గైన భాగ్య, ఆశా వర్కర్లు సిద్ధం సావిత్రి, కొత్త కల్పన తదితరులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యం

– జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ



రామారెడ్డి మార్చ్ 8 (ప్రజా జ్యోతి) మహిళలపై అణచివేత, ఆదిపత్యం, లింగ వివక్ష కు వ్యతిరేకంగా రాజ్యాంగ హక్కులకై పోరాడుదాం! మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యం అని అందుకు ప్రతీ ఒక్కరూ మహిళా హక్కులు, అభివృద్ధి కై కృషి చేయాలని, మహిళలను గౌరవించడం వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1908 లోనే అమెరికా లో మహిళలు తమ శ్రామిక హక్కుల కోసం పోరాడినప్పుడు 1910 లో క్లారా జట్కిన్ అనే జర్మన్ మహిళా నాయకురాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభించాలనే ప్రతిపాదన ముందుకు తెచ్చారని 1911లో తొలిసారిగా ఆస్ట్రియా డెన్మార్క్ స్విట్జర్లాండ్, జర్మనీ లాంటి దేశాల్లో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం కూడా మహిళలకు సమాన హక్కులు ఇచ్చిందని దాన్ని అమలు చేయించుకోవాల్సిన భాద్యత నేడు అన్ని వర్గాల మహిళలది, వారికి అండగా ఉండాల్సిన బాధ్యతా పురుషులకి అని కూడా గుర్తు చేశారు. బోదించు, సమీకరించు, పోరాడు, అని హక్కుల కోసం బిచ్చమెత్తకుండా పోరాడి మాత్రమే సాధించు కోండని చెప్పిన దళిత మహానీయులు బాబాసాహెబ్ అంబేద్కర్,బాబూ జగ్జీవన్ రామ్ లో స్పూర్తి తో సామాజిక ఉద్యమ నేత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు లో భాగమై మహిళలు తమ హక్కుల పోరుకు సిద్ధం కావాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామారెడ్డి మండల కేంద్రం లో మాదిగ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు బానాపురం లావణ్య మాదిగ అద్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా మహిళా నాయకురాలు ఎనగుర్తిపద్మ, బానపురం లక్ష్మి, మాదగల్ల రేన, సుంకపల్లి రాజమణి, ఎనగుర్తి నందిని, ఎనగుర్తి సత్య ఎనగుర్తి లావణ్య శివగారి స్వాతి, సుంచుగల్ల శ్రీలత, మావురుగల్ల నర్సవ్వ మరియు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి మాదిగ,మండల అధ్యక్షులు ఎనగుర్తి రాజనర్సు మాదిగ,దుబ్బాక లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



నాగిరెడ్డి పేట్,మార్చి8(ప్రజాజ్యోతి): చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి చెందిన ఘటన నాగిరెడ్డి పేట్ మండలంలోని చీనూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చినూర్ గ్రామానికి చెందిన ఎండీ ఉస్మాన్(28) శుక్రవారం ఉదయం 11 గంటలకు మంజీరా నదికి చేపల వేటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువుల వద్ద,చుట్టుప్రక్కల వెతుకుతుండగా శనివారం ఉస్మాన్ యొక్క చెప్పులు,బైక్ మంజీరా నది ఒడ్డున ఉన్నాయని గ్రామస్థుల ద్వారా సమాచారం తెలుసుకున్నమృతుడి కుటుంబీకులు మంజీరా నది రోడ్డుకు వెళ్లి చూడగా,అక్కడ ఉస్మాన్ యొక్క వస్తువులు ఉన్నాయని .మంజీరా నదిలో గ్రామస్థులతో వెతికించగా సుమారుగా రెండు గంటల ప్రాంతంలో ఉస్మాన్ యొక్క మృతదేహము లభించినదని భార్య అమీదా బేగం ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య,కుమారుడు,కూతురు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## పేకాడుతున్న నలుగురుపై కేసు నమోదు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 8. మాచారెడ్డి మండల కేంద్రం ఘన్పూర్ శివారులోని నలుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి మూడుముక్కల పేకాట ఆడుతుండగా మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ సమాచారం అందుకొని వారిని పట్టుకుని వారి వద్ద నుండి మూడు బైకులను నాలుగు మొబైల్ లను మరియు 2020 రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారని తెలిపినారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నాగిరెడ్డి పేట్,మార్చి8(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో వివిధ గ్రామలకు చెందిన 26 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ధర్మారెడ్డి గ్రామానికి మామిడి శిరీష,దాసరి స్వర్ణలత కు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసారు. మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని వాటిని నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. అలాగే గ్రామాలలో మౌలిక వసతులు,అభివృద్ధి పనులలో భాగంగా ఎన్ఆర్ఈజిఎస్ కింద రెండు విడతలలో కలిపి 1 కోటి 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో మండలంలో 1కోటి 90 లక్షల రూపాయలు మంజూరయ్యాని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోని నియోజకవర్గంలోనే నాగిరెడ్డిపేట్ మండలానికి మొదటి ప్రాధాన్యతగా తీసుకోని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి 70-80 శాతం ఓట్లు వచ్చాయని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు శ్రీరాంగౌడ్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా నిషేధిత డ్రగ్స్ పట్టివేత



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి8. అక్రమంగా 250 గ్రాముల నిషేధిత డ్రగ్స్(అల్ప్రాజోలం)ను తీసుకెళ్తున్న వ్యక్తులను శనివారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అల్ప్రాజోలం తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి.. కామారెడ్డికి చెందిన మధుసూదన్ చారి, నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన భూమా విఠల్ గౌడ్,గుండారం వెంకగౌడ్ను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరు ముగ్గురు సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన సురేశ్ గౌడ్ వద్ద అల్ప్రాజోలం కొనుగోలు చేశారనీ, ప్రస్తుతం సురేశ్ గౌడ్ పరారీలో ఉన్నట్లు.ముగ్గురితో పాటు విక్రయదారుడు సురేశ్ గౌడ్ పై కేసు నమోదు చేశామని,ఓ బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ స్వప్న,ఎస్సైలు రాంకుమార్,విక్రమ్ కుమార్,సిబ్బంది హమీద్, విష్ణు, అవినాష్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుండారంలో మహిళలకు ఆర్థిక అవగాహన



రాజంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని గుండారం గ్రామంలో శనివారం సిఎఫ్ఎల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భద్రతా పథకాలు, బ్యాంకు సేవలు, మోసపూరిత లావాదేవీలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ మార్గదర్శకులు రాజు, ఆనంద్ రెడ్డి, గ్రామ ఐకేపీ సమాఖ్య సమన్వయ కర్త స్వప్న, గ్రామ సమైక్య అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 590 కేసులు పరిష్కారం!



(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 08 బాన్సువాడ. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం బాన్సువాడ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి భార్గవి ఆధ్వర్యంలో బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి కోర్టు పరిధిలోని సివిల్, క్రిమినల్, బ్యాంకు, పిటికేసులు, ఐటీ యాక్ట్ సంబంధించి 590 కేసులను పరిష్కారించారు. సుమారు రూ. 19,76,870 సెటిల్మెంట్ చేశారు ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కారం కాకపోవడంతో కొంతమంది బాధితులు ఆర్థికపరంగా, మానసికంగా, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , కావున సత్వరంగా కేసులు లోక్ అదాలతులో పరిష్కారం.. అవుతున్నాయని జడ్జి భార్గవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మినారాయణ మూర్తి, న్యాయవాదులు రమాకాంత్ రావు, భూషణ్ రెడ్డి, ఖలీల్, మోహన్ రెడ్డి, హమీద్, మొగులయ్య , అజీమ్ పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : దుద్దెడ ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్య వర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎండి అక్బర్ పాషా, ఉపాధ్యక్షునిగా అబ్దుల్ నబీ, ప్రధాన కార్యదర్శిగా నూరొద్దిన్, క్యాషియర్ గా నవీద్, సలహాదారులుగా సల్మాన్, గూడ్ సాబ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ ఫలాలను ప్రతీ ఒక్క పేద ముస్లిం కుటుంబానికీ అందేలా చేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో మాజీ అధ్యక్షులు రఫీయోద్దిన్, మొహినొద్దిన్, జబ్బార్, షాదుల్ , అక్రమ్, సల్మాన్,అజ్గర్, అస్లాం సమీర్, సోహెల్, తదిత రులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

* స్త్రీ లేకపోతే సృష్టి లేదు.
* అడ్వకేట్ రోహిణి రెడ్డి



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** స్త్రీ లేకపోతే సమాజమే లేదని, మహిళలను గౌర వించడం అందరి బాధ్యత అని అడ్వకేట్ రోహిణి రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హాసిని ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రోహిణి రెడ్డి పాల్గొని నిర్వాహకురాలు ప్రసన్న తో కలిసి పలువురు మహిళలను శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుషులు అనే తేడా లేకుండా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. మ హిళలు స్వశక్తితో ఎదిగేందుకు ఉచిత శిక్షణ ఇస్తున్నందుకు హాసిని శిక్షణ కేంద్రం సభ్యులను అభినందించారు. భారత రాజ్యాంగం మహి ళల రక్షణ కోసం అనేక అమలు కురుస్తుందన్నారు. మహిళా లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ, విజయ, మమతా పలువురు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

**జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం మండల్ కొల్లూర్ గ్రామంలో ఆలయ ధర్మకర్త శ్రీమతి భ్రమరాంబ రాములు గౌడ్ ఆధ్వర్యంలో రెండు రోజులు కనుల పండుగ సాగిన అమ్మవారి కళ్యాణ మహోత్సవం.ఆలయ కమిటీ చైర్మన్ డా:కోట ధన్ రాజ్ గౌడ్ సామాజికవేత్త మాట్లాడుతూ.ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందు కు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో ఝరాసంగం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ ఎస్సై నరేష్ మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతరి సాయికు మార్ రైతుబంధు మండల అధ్యక్షులు పరశురామ్ గౌడ్ ఝరాసంగం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం సింగర్ సంధ్య పాటిల్ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బస్వారాజ్ పాటిల్ సతీష్ గౌడ్ రమేష్ గౌడ్ డప్పురు సంగమేష్ నందు పటేల్ శ్రీకాంత్ పటేల్ వేణుగోపాల్ రెడ్డి దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ గ్రామ పంచాయితీలో ఘనంగా మహిళ దినోత్సవం: నవీన్ రెడ్డి

* మహిళ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికురాలికి సన్మానం
* విద్య, వైద్య ఉపాధి, రాజకీయ రంగంలో మహిళాలు భాగ్యస్వామ్యం కావాలి
* మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండి ప్రారంభం కావాలని

**సిర్గాపూర్ మార్చి 08(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండ ల కేంద్రంలో మహిళల దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయ తీలో ఘనంగా మహిళా దినోత్సవం జరుపుకున్నారు. గ్రామ పంచాయ తీ కార్యదర్శి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పారిశుద్ధ్య కార్మికురాలికి సన్మానించి మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ యూత్ అధ్యక్షులు నర్సాగౌడ్ మాట్లాడుతూ... మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండి ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని, విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మహిళల భాగ్య స్వామ్యం కావాన్నారు. మహిళలపై అక్కడక్కడ జరుగుతున్న అఘా యిత్యాలు ఇంకా రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఇలాంటి అఘా యిత్యాలు జరగకుండా కాపాడవలసిన బాధ్యత ప్రజలపై, యువకు లపై ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థి కంగా అభివృద్ధి చెందడానికి ఆరోగ్య సంరక్షణ కోసం మహిళల కోసం అనేక పథకాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని మహిళ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు గ్రామ కారోభారు శ్రీనివాస్, మాజీ వార్డ్ మేంబర్ రాజాగౌడ్, రమేష్, హుస్సే నీ, ఖలీల్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యం

- రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వమే ఏర్పడుతుంది
- గాడి తప్పుతున్న రేవంత్ రెడ్డి పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అసమర్ధత పాలన
- బిజెపిని చూసి ఓర్వలేక పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ అయిన ఉద్యోగుల స్థానంలో వేరే ఉద్యోగులను స్థాపించలేని అసమర్ధత పాలన కాంగ్రెస్ ప్రభుత్వం
- ట్రెండ్ ఎమ్మెల్సీ స్థానంలో ఒకటి ఓసి మరొకటి బిసీ గెలవడం ఎంతో సంతోషం
- బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్



మనోహరాబాద్, మార్చ్ 08, ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా వ్యాప్తంగా బిజెపి సంబరాలు సంబరాలు అంటాయి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెదక్, అదిలాబాద్, కరీంనగర్, ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో బిజెపి నేత మల్కా కొమురయ్య, అంజిరెడ్డి, ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఓట్లు వేసి బిజెపి నేతలను గెలిపియడంతో అది చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక పోతుందని బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరా జ్ అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల తో మొదలుకుంటే ప్రభుత్వం ఏర్పడే వరకు బిజెపి ఇదే పై చేయి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. రిటైర్డ్ అయిన ఉద్యోగుల స్థానంలో మరొక్క ఉద్యోగిని నియమించాలనే శ్రద్ధ లేని కాంగ్రెస్ ప్రభు త్వం గాడి తప్పుతుందని ఆయన తెలిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో అధికారులు ఇష్టారాజ్యంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం కమిషన్లకు ఒక కక్కుర్తి పడి ప్రజల ను పట్టించుకోకపోవడం సూచనయమని ఐ నో ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారి కానుకొని ఓ కబ్జాలు చేస్తుంటే అధికార పార్టీ నాయకులే కదా అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంతవరకు సమాజహం అని ఆయన మండిపడ్డారు. అక్రమ మట్టి దందాలతో మొదలకుంటే భూ కబ్జాల వరకు అధికార పార్టీ నాయకులే ప్రజల ఆస్తులనే కొల్లగొట్టడమే కాకుండా కొంతమంది రైతులను బెదిరిం పులకు గురి చేస్తున్నారని ఆయన మీడియాతో తెలిపారు. రెవెన్యూ లో జరిగే అక్రమాలు గుర్తించలేని ప్రభుత్వం రైతుల కు ప్రజలకు ఏమి చేస్తుందని గారంటీల పేరుతో కాలయాపన చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం కడుపుతోందని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. మనోహరాబాద్ మండలంలో జరిగే అక్రమాలను త్వరలోనే వెలికి తీస్తామని బిజెపి తరఫున బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పని తీరు మార్చుకొని ప్రజల కు రైతులకు న్యాయం చేసే విధంగా ఇటు అధికారులు అటు ప్రభుత్వ నాయకులు వ్యవహరించాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## భవిష్యత్తులో ఏం సాధించాలనే మీకంటూ ఒక కలల పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద




**మెదక్ (ప్రజాజ్యోతి), 08 మార్చి-2025,**మహిళా దినోత్స వాన్ని పురస్క రించుకొని మెదక్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వ ర్యంలో మెదక్ అవుట్డోర్ స్టేడియం నందు జాతీయ స్థాయి లో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి లక్ష్మీ శారద హాజరై విద్యార్థులతో సరదాగా ఫుట్బాల్ ఆడారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాలు - వారికి ఉన్న అడ్డంకులు, అనుభవిస్తున్న సమస్యలు వాటి పరిష్కా రం ఆలోచించ డానికి ఏర్పాటు చేసే కార్యక్రమమే ఈ మహిళా దినోత్సవం అన్నారు.ఇక్కడున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చేసారి మరింతమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు.భవిష్యత్తులో ఏం సాధించాలనే విషయమై మీకంటూ ఒక కలల పుస్తకా న్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ కాళ్ళ మీద మీరు నిలబడే లాగా మీకంటూ ఒక వ్యక్తిత్వాన్ని ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. మీ ఆర్థిక మరియు భావ స్వాతంత్రం మీ చేతుల్లో ఉండేలాగా మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గర్వపడాలి. మీ మీద నిర్ణయాధికారం స్వేచ్ఛ మీకు ఇవ్వగ లగాలి ఆ రకమైన స్థాయికి మీరు ఎదగాలని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కలెక్టర్ సహకారంతో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో అన్ని క్రీడలలో జాతీయ స్థాయిలో రాణించిన జిల్లా క్రీడాకారులకు(బాలికలు మరి యు మహిళలకు) స్పోర్ట్స్ కిట్స్ అందజేశామన్నారు. చే గుంట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరాబాద్, కొడిపల్లి, మెదక్ మరియు పాపన్నపేట మండలాల నుండి సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, ఫుట్బాల్, క్రికెట్, జిమ్నాస్టిక్స్, వాలీ బాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలలో మెదక్ జిల్లా తరఫున ఎంపికై జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రావీణ్యం కనబడుచారన్నారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ సహ కారంతో ఫుట్బాల్ క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందడానికి ఇప్పటికే 8 టిప్పర్ల ఇసుకను ఫుట్బాల్ గ్రౌండ్లో వేయడం జరిగిందన్నారు. తద్వారా ఫుట్బాల్ ఆడేందుకు క్రీడాకారు లకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం (స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ) జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోష, నిర్వాహకులు మెదక్ ఫుట్బాల్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, వినయ్ సభ్యులు రామచందర్, ప్రశాంత్ ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ బాధ్యులు గోపాల్ గౌడ్, బాలకృష్ణ రామ్ చందర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, శ్యాం సుందర్ శర్మ, మహిపాల్, రాజేందర్, డా॰ నరేష్, శ్యామ్, దేవేందర్ రెడ్డి, గోవర్ధన్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ మరియు ఉపాధ్యక్షులు ఎం ఎల్ ఎన్ రెడ్డి శిక్షకులు ప్రకాష్ మరియు స్టేడియం బా ధ్యులు సాయిబాబ పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా యువఉత్సవ్ యువభారత్ కార్యక్రమాలు



**రామాయంపేట,ప్రజాజ్యోతి మార్చి8** కేంద్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మరియు అవేర్నెస్ అభివృద్ధి సాధికారిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా స్థాయి యువ ఉత్సవ్ యువభారత్ మహిళా లకు సైన్స్ ఫెయిర్ సాంస్కృతిక వక్తత్వ వ్యాసరచన కార్యక్రమా లతో పాటు ఆరు విభాగాల్లో పోటీలు జరుగుతాయని జిల్లా నెహ్రు యువక కేంద్ర కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు జిల్లా క్రీడ యువజన సర్వీసుల శాఖ అధికారి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంల లో సమావేశమై ఈనెల 11న మెదక్ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు అందులో భాగంగా ఒక గోడ పత్రికను విడుదల చేశారు.

ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ లు ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎన్సిసి ఏఎన్ఓ సంస్థలతో సమన్వయం చెంది ద్వారా నెహ్రూ యువ ఉత్సవ్ యువ భారత్ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి విస్తృత ప్రచారం కల్పించాలని వారు ఒక ప్రకటనలో కోరారు 15 నుండి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతి యువకులు వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్ ఎన్నైతే కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ అధికారులు మురళి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## యువజ్యోతి యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మహిళా వాక్తాన్

**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 8** ప్రపంచ మహిళా దినోత్సవం మరియు కేంద్ర యువజన సర్వీసులు క్రీడల అవగాహన ఉపాధి శాఖ ఆధ్వర్యంలో 9 నుండి 11 వ తారీకు వరకు యువ ఉత్సవ్ యువభారత్ అనే కార్యక్రమా లను జిల్లా నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన సందర్భంగా నేడు రామాంపేట స్థానిక యువజ్యోతి యూత్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 మంది మహిళ యూత్ కార్యక్రమంలో వాక్ తాన్ కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు యువ జ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి సుమా రు రెండు కిలోమీటర్లు మార్కెట్ యార్డ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు 100 మంది మహిళ యూత్ యువతులు ఈ కార్యక్ర మంలో పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమానికి యువజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రజల్లో శక్తిసామర్థ్యాలకు యువభారత్ నుండి జరిగే కార్యక్రమాలు ఆరోగ్యం మరియు అవగాహన స్ఫూర్తిని కలిగించడానికి సహకరించాలని ఆయన కోరారు అలాగే మెదక్ డిగ్రీ కాలేజ్ లో 11 వ తారీఖున జరిగే ఇవ్వోచ్చావ్ కార్యక్రమంలో 19 నుండి 29 వరకు మహిళలు యువతులు సైన్స్ ఫెయిర్ మరియు సాంస్కృత క వత్తుత్వవ్యాసాలకు రచన పోటీలకు పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకోవడానికి 9 0 0 0752850 పేర్లు నమోదు చేసుకోగలరు అని ఆయన తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకున్న మహిళా దినోత్సవం



**జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసం గం మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగి ంది. ఆయన మాట్లాడుతూ. అంతర్జాతీయ మహిళా దినో త్సవం, చరిత్ర అంతటా మహిళల బలం, స్థితిస్థాపకత మరియు నాయకత్వానికి మేము వందనం చేస్తున్నాము. సమాన అవకాశాలు మరియు పురోగతి ద్వారా మహిళలను సాధికారపరచడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు., ప్రతి స్త్రీ గౌరవం మర్రియు స్వేచ్ఛతో అభివృద్ధి చెందే భవిష్యత్తును నిర్మిద్దాం అని పార్టీ పేర్కొంది. ప్రతి సంవ త్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పటేల్ తన సందేశంలో దేశవ్యాప్తంగా" ఉన్న మహిళలందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నేను అందరు సోదరీమణులు మరియు కుమార్తెలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## భూచినెల్లి పారిశ్రామిక వాడలో గుంతల మయం అయిన రోడ్లు

* ప్రమాదాలకు గురవుతున్న కార్మికులు, ప్రజలు
* వెంటనే కొత్త రోడ్స్ వేయాలి, లైట్లు వెలిగేలా చూడాలి
* సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్

జహీరాబాద్, మార్చ్ 08( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణములోని బూచినెల్లి ప్రాంతంలో ఉన్న పారిశ్రామిక వాడలో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని బండ్లు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, తక్షణమే కొత్త రోడ్స్ వేయాలనీ, ప్రమాదల భారీ నుండి కార్మికులను, ప్రజల్ని కాపాడాలని సిఐటియు పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. శనివారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో ధ్వంసమైన రోడ్లను పరిశీలించిన అనంతరం మహిపాల్ మాట్లాడుతూ వేలాది మంది కార్మికులు, ప్రజలు తిరిగే రోడ్లు పరిశ్రమలకు డ్యూటీకి వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని ఉదయం ఫస్ట్ షిప్టు రావడం, సెకండ్ షిఫ్టు వెళ్ళేప్పుడు, నైట్ షిఫ్ట్ కార్మికులు డ్యూటీకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారడంతో పాటు లైట్లు కూడా లేక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర్తై కింద పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సమస్య పరిష్కారానికి టీజీఐఐసీ అధికారులు, ప్రభుత్వం అదే రకంగా బూచి నెల్లి, బుర్ది పాడు తుంకుంట గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా పూర్తిగా పడయ్యాయని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



లేనట్లయితే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సందీప్ రెడ్డి మధుకర్ దేవిదాస్ రాంషెట్టి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం



కంగ్టి, మర్చి 8(ప్రజాజ్యోతి) మండల కేంద్రమైన కంగ్టి గ్రామానికి చెందిన మెండే శ్రీకాంతి రెడ్డి (24) పిచ్చి కుక్కల దాడిలో గాయపడి చికిత్స పొందుతూ కొన్ని రోజుల క్రితం మృతి చెందగా ఆ కుటుంబానికి ఆదుకునేందుకు గ్రామస్తు లు,యువత, ఉద్యోగస్తులు, పెద్దలు ముందుకొచ్చి ఒక్కటిగా నిలిచి తోచిన సహాయం అందించారు.ఉన్న ఒక్క కొడుకు మర ణించడంతో తల్లి హావమ్మా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టుందని గమనించి గ్రామస్తులంతా కలిసి రూ 55.500 ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ కృష్ణ ముదిరాజ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రఘు, శెట్కార్ విజయ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయ ఆలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పూజలు



**మెదక్ (ప్రజాజ్యోతి )** జిల్లా కేంద్ర మైన మెదక్ లోని పంచ ముఖ ఆంజనేయ ఆలయంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం కుటుంబ సమే తంగా ఆయన మెదక్ పట్టణంలోని గోసముద్రతీరంలో వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అర్చనా ప్రత్యేక పూజలు అనంతరం ఆయనను ఆలయ వంశాను గత ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి శాలువాలతో సన్మానించారు అంజిరెడ్డి ఇటీవల జరిగిన ఎమ్మె ల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కరీంనగర్ నిజాంబాద్ మెదక్ అది లాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందారు. ఆయన పంచ ముఖ ఆంజనేయస్వామి పై గల విశ్వాసంతో గెలిచిన వెంటనే వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయురాలిపై చర్య తీసుకోవాలి

*కేవీపీఎస్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్




**కంగ్టి, మార్చి 8(ప్రజాజ్యోతి)** రెండు రోజుల క్రితం పూల చెట్ల కు నీళ్లు పోయలేదని మండల కేంద్రమైన కంగ్టి కస్తూరిబా గాం ధీ పాఠశాల విద్యార్థినిలకు కొట్టిన మ్యాథ్స్ టీచర్ సురేఖ పై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కింది దొడ్డి సతీష్ అన్నారు. మోకాళ్ళపై, మోచేతిపై కొట్టడం వల్ల కా ళ్ళు చేతులకు గాయాలయాయని చదువు చెప్పాల్సిన ఉపా ధ్యాయులు ఇలా కసాయిగా మారి కనీసం ఆసుపత్రికి సైతం తీసుకెళ్లకుండా జరిగిన విషయం బయటికి రాకుండ జాగ్రత పడడం ఏంటని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు పలకరించ డానికి వచ్చే వరకు ఈ విషయం బయటికి రాకుండ ఎంత జాగ్రత తీసుకున్నారో అర్థం చేసుకుని జిల్లా అధికారులు ఆమె పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 08 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపాల్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ కబడ్డీ ఆటలు, బతుకమ్మ పాటలు పాడుతూ గ్రామంలోని మహిళలందరూ కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూపను శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప మాట్లాడుతూ మహిళలను కూడా విద్యలో,ఆర్థికంగా,రాజకీయంగానే కాకుండా అన్నింటిలలో సమానత్వాన్ని పాటిస్తూ మహిళలు కూడా అన్నింటిలో ముందుండే విధంగా చూడాలని అంటూ గ్రామ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్లు, మహిళా సంఘాల సభ్యులు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నైస్ పేరుతో నఖిలి జ్యూస్!

- వాహనాన్ని పట్టుకున్న జిల్లా టాస్కోర్స్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్సై రమేష్





**తాండూరు మార్చి 8 ప్రజా జ్యోతి :** కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన సయ్యద్ తన్వీర్ అనే వ్యక్తి ద్వారా తాండూర్ లో విక్రయించేందుకు నైస్ పేరుతో తయారుచేసిన నకిలీ జ్యూస్ ప్యాకెట్లను తరలిస్తున్నట్లు గుర్తించిన జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్, ప్రత్యేక బృందంతో తనిఖీచేస క్రమంలో అనుమానితంగా వెళుతున్న అశోక్ లేలాండ్ (మిని) వాహనం ను తనిఖీ చేయగా అందులో స్మాల్ సైజ్ లో ఉన్నటువంటి నైస్ జ్యూస్ ప్యాకెట్లను పరిశీలించిన టాస్కర్స్ పోలీసులకు జ్యూస్ ప్యాకెట్లపై ఎలాంటి గుర్తింపు అడ్రస్ కానీ తయారు అయిన తేదీ విక్రయించే కాలపరిమితి వంటివి ముద్రించి లేకపోవడంతో అనుమానం వచ్చిన టాస్క్ పర్స్ పోలీసులు వాహనాన్ని పట్టుకొని పట్టణ పోలీసులకు అప్పగించారు . ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రమేష్ మాట్లాడుతూ జిల్లా టాస్కోర్స్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ నేతృతంలో తాండూర్ లో వాహనాన్ని తనిఖీ చేయగా నైస్ పేరుపై ఉన్న నకిలీ జ్యూస్ (లిక్విడ్) ప్యాకెట్లను తరలిస్తున్నట్లు గమనించి వాటిని సీజ్ చేయడం జరిగిందని చెప్పారు. అందులోని తెల్లటి రంగు కల్గిన 67 బస్తాల వరకు చిన్న చిన్న సైజులో నైస్ జ్యూస్ ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. అట్టి జ్యూస్ షాంపుల్స్ ను ఫుడ్ సేఫ్టీ అధికారులకు పరిశీలించేందుకు పంపిస్తామని చెప్పారు. ఇట్టి జ్యూస్ తయారీదారు కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన సయ్యద్ తన్వీర్ అనే వ్యక్తి ద్వారా అదే రాష్ట్రానికి చెందిన సాజిత్ అనే డ్రైవర్ కేఏ 32 డి 5660 గల అశోక్ లేలాండ్ (మిని) వాహనములో సుమారు 67 బస్తాలలో నకిలీ జ్యూస్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. వాహనంతో పాటు డ్రైవర్ సాజిద్ ను అదుపులోకి తీసుకొన్నామని చెప్పారు.జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మండల లీగల్ సర్వీసు ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం..

- మహిళలకు ఉద్యోగులకు శాలువాలతో సన్మానించిన జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప





**పరిగి, మార్చి 08 (ప్రజాజ్యోతి) :** పరిగి కోర్టులో మండల లీగల్ సర్వీస్ అధారిటీ ఆధ్వర్యంలో మహిళ దిశత్సవాన్ని పరిగి ఆశ వర్కర్లు, అంగన్వాడీ మహిళలలతో కలిసి కోర్టులోని మహిళ ఉద్యోగుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. మహిళలు. అన్ని రంగాలలో ముందు ఉన్నారని అన్నారు. మహిళలను గౌరవియాలని, మహిళలపై జరగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప మహిళలకు ఉద్యోగులకు శాలువాలతో సన్మానించారు. అనంతరం నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించి కొన్ని కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంతో పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఏజిపి బాలముకుందం, డియస్పి శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ సంతోష్ కుమార్, ఆనందరెడ్డి, వెంకట్ రాములు, గౌస్ పాష, విజయ్కుమార్, రాము యాదవ్ ఇబ్రాహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- సన్మానించి మెమొంటోను బహుకరించిన ప్రధానోపాధ్యాయుడు వినోద్



**తాండూర్ మార్చి 8 ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూర్ మండలం కొత్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయులు శారదా, శ్వేతా, వజ్రమాల, అలాగే స్థానిక అంగన్వాడీ టీచర్ కృష్ణ వేణి తో పాటు మధ్యాహ్నం భోజన తయారీ కార్మికులు మంజుల, స్కావెంజర్ మొగులమ్మ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు( పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ) జొన్నల వినోద్ మాట్లాడుతూ మహిళలందరినీ గౌరవించినప్పుడే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గౌరవించిన వారిమి అవుతామని చెప్పారు. కేవలం మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రభుత్వ అనుబంధ సంస్థలు వ్యాపార సంస్థలలో కూడా అనేకమంది మహిళలు విధులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. కుటుంబ భారంతో పాటు సమాజంలోని అనేక రంగాలలో రాణిస్తూ ముందుంటున్నారన్నారు. అంతేకాకుండా గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు పరిపాలన పరమైన బాధ్యతలు కూడా మహిళలు చేపట్టారు అనేది గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగి గుండెపోటుతో వృత్తి



**మోమిన్ పేట్ మార్చి 8 ప్రజా జ్యోతి :** మోమిన్పేట్ మండల్ లో దుర్గం చెరువు గ్రామానికి చెందిన మాదిగి శ్రీనివాస్ గుండెపోటుతో రాత్రి రెండు గంటల 30 నిమిషాలకు చనిపోవడం జరిగింది అప్పులు కట్టాలని తన కులాన్ని అమ్ముకోవడం జరిగింది కొన్న వారు మూడు సంవత్సరాల అయినప్పటికీ కూడా డబ్బులు ఇవ్వకపోవడం వలన అప్పుల టెన్షన్తో తో రాత్రి రెండు గంటల 30 నిమిషాలకు గుండెపోటు తో మృతి చెందాడు ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె అమ్ముకున్న భూమి డబ్బులు ఇవ్వకపోవడం వలన శ్రీనివాస్ కు గుండెపోటు వచ్చిందని గ్రామస్తులు చెప్పడం జరిగింది.

# ఏజెన్సీల ఇష్ట రాజ్యం

- ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తీవ్ర నష్టం
- ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించకుండా దాట వేస్తున్న ఏజెన్సీలు
- జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిపై వేధింపులు ఆపాలి
- సిఐటియు టిజి మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్



**తాండూర్ మార్చి 8 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రభుత్వం జిల్లా ఆసుపత్రిలో వివిధ ఏజెన్సీల ద్వారా ఔట్ సోర్సింగ్, పేషెంట్ కేర్, స్వీపర్కి 2 వంటి విభాగాలలో వెతుకు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గత రెండు సంవత్సరాలుగా ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిఐటియు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ గుర్తు చేశారు.శనివారం రోజు తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పేషెంట్ కేర్ స్వీపర్ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. గౌరవ అధ్యక్షుడుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాస్, అధ్యక్షులుగా సంగమ్మ, ఉపాధ్యక్షులు బి బాలమణి, అమరావతి, నవనీత, ఎల్లప్ప, సహాయ కార్యదర్శి సంతు, మాసప్ప, కోశాధికారి ఉమాదేవి, ప్రధాన కార్యదర్శి పద్మ,కమిటీ సభ్యులుగా జలీలు, రాజు, వినోద, అనంతమ్మ, పద్మమ్మ, లలితలను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్లో అనేక మంది మహిళలు పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత గాని కనీస వేతనం చెల్లించడంలో కూడా ఏజెన్సీలో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారిన కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు ఏమాత్రం మారడం లేదన్నారు. శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు ఏజెన్సీలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో స్వీపర్ కి పేషెంట్ కేర్ ఉద్యోగులకు కనీస వేతనం రూ 26 వేల రూపాయల అమలు చేయాలని కోరారు. కార్మికుల పై ఏజెన్సీల వేధింపులు అరికట్టాలని 2 సంవత్సరాల రెండు నెలల నుండి పీఎఫ్, ఈ ఎస్ఐ ఉద్యోగుల పేరిట చెల్లించకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్న వినాయక ఏజెన్సీ పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూర్ ప్రభుత్వం జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలు చెల్లించడంతోపాటు భద్రత పరమైనటువంటి ఈఎస్ఐ, పిఎఫ్ నిధులను కార్మికుల ఖాతాలో జమ చేయకుండా ఏజెన్సీ నిర్వాకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్, పేషెంట్ కేర్ సిబ్బంది వనజ, దేవి,మరియమ్మ, సరిత, పద్మ, పుష్ప,పకిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా సిసి రోడ్ల నిర్మాణం

- అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు
- నేలపైన ప్లాస్టిక్ కవర్ వేయకుండానే నిర్మాణం!



**తాండూర్ మార్చ్ 8 ప్రజాజ్యోతి :** గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పర్యవేక్షణ లోపించిందనేది స్పష్టంగా కనిపిస్తుంది. తాండూరు మండలం చిట్టి ఘణాపూర్ గ్రామంలో నేర్పిస్తున్న సిసి రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత లోపించి నాసిరకంగా నిర్మిస్తున్నట్లు పలువురు విమర్శిస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ద్వారా విడుదలైన ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణం కంటే ముందు నేలపై పాలిథిన్ కవర్ వేయాలనే నిబంధనలు పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఉన్నాయి. అయినా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నేలపైన వేసే పాలిథిన్ కవర్ వేయకుండానే నిర్మాణం పనులు చేపడుతున్నారు. గ్రామాలలో ఇలా నాసిరకంగా సిసి రోడ్లు నిర్మించడం మూలంగా కొన్నాళ్లకే పగుళ్లు వచ్చి రోడ్లు అధ్వాన్నంగ మారుతున్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వడంతో తేరుకున్న కాంట్రాక్టర్ సిసి రోడ్డు నిర్మాణం కంటే ముందు నేలపై పాలిథిన్ కవర్ వేసేందుకు హడావుడి చేశారు.

### నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదు –పంచాయతీరాజ్ డిఇ – నాగభూషణం



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను నాసిరకంగా చేస్తే సహించేది లేదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. తాండూరు మండలం చిట్టిఘణాపూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత లోపించిందనే దానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా సాధికారత సాధిద్దాం

- నేదునూరి జ్యోతి • మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**కుత్బుల్లాపూర్, మార్చ్ 8(ప్రజా జ్యోతి :** శ్రామిక మహిళల పనిగంటల తగ్గింపు కోసం సమాన పనికి సమాన వేతన ల కోసం జీవన పరిస్థితులను మేరుగు కోసం ఆరోగ్య హక్కులు మహిళలకు రక్షణ, నిర్వహించిన మహిళా పోరాటల సాధించిన ఘనతకు నిర్వహించిన మహిళా దినోత్సవాలు ఉత్సవాలుగా మారుతున్నాయని మహిళల హక్కులు హరించబడుతున్నాయని లింగ సమానత్వం మహిళలపై దాడులు పెరుగుతున్నాయని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి ఆవేదన వెలిగించారు మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో ఉజ్జిని హైమావతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కేంద్రాల్లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భేటీ పడవో బేటీ బచావో వంటి నినాదాలు కాగితాలకే పరిమితం అయ్యాయని మహిళలపై దాడులు అత్యాచారాలు పెరుగుతున్న నిందితులను బహిరంగంగా సమర్థించడం జరుగుతుందని ఆసిఫా ఉన్నావ్ అత్రాస్ బిలకీస్ భానో మణిపూర్ లాంటి దారుణ సంఘటనలలో న్యాయం కొరకు ఏ ళ్ల తరబడి పోరాడవలసిన పరిస్థితి దాపురించిందని జ్యోతి విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను రెండవ స్థాయి పౌరులుగా చూస్తున్నారని రాజకీయ స్వార్థం కోసం మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నారని మహిళల వ్యాపార వస్తువుగా చూస్తున్నారని మద్యం మత్తులో మహిళలపై హింస పెరిగిపోతుందని వీటిని అరికట్టడంలో పాలకులు తీవ్రంగా విఫల మైనారని ఆరోపించారు మహిళలపై అత్యాచారాలు అరికట్టడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి మహిళలంతా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు మహిళా సమాఖ్య రాష్ట్ర కోశాధికారి జ్.లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు లైసెన్సులు ఇవ్వడం వల్ల మద్యం మత్తులో మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని గంజాయి వంటి మాదకద్రవ్యాలు మత్తులో యువత పక్కదోన పడుతున్నారని పబ్బుల సంస్కృతితో నాగరిక పేరుతో విష సంస్కృతి విలయ తాండవం చేస్తుందని పోరాడు సాధించుకున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు సరైన వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పోషకాహారం లోపంతోటి చాలామంది మహిళలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని అందరికీ ఆరోగ్యం అందరికీ విద్య బాధ్యత ప్రభుత్వాలు దే నని లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి, సహాయ కార్యదర్శి ప్రమీల, నర్సమ్మ, పి.సింధురి, అరుణ దేవి వి.లక్ష్మి, మహేశ్వరి, గోవిందమ్మ, కీర్తన, సి.హెచ నాగమణి, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి

- భయాన్ని వీడాలి విజయాన్ని సాధించాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ముదిరాజ్ అమల

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీలో అమలా ముదిరాజ్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి మహిళలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కుటుంబంలో వారి పిల్లల్ని చక్కగా చదివించి ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రుల ప్రోత్సాహం పిల్లలకి ఎంతో అవసరమని చక్కటి నడవడిక మంచి ఆలోచనలు పోటీ తత్వం నేటి పిల్లలలో ఉండాలని దైవభక్తి దేశభక్తి అన్ని రంగాలలో చట్టసభలలో కూడా మహిళలకు పురుషులతో సమానంగా రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొని మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ పాల్గొని వారు మాట్లాడుతూ మహిళా మహిళలు అంటే ఒక ఇంటికే పరిమితం కాకుండా స్వతగా ధైర్యంగా ఎవరి కాళ్ళ మీద వాళ్ళు నిలబడడాన్ని ఆడదంటే అబల కాదు ఆదిశక్తి పరాశక్తి మహిళలు లేనిదే సృష్టి లేదు మహిళలను అధైర్య పడకుండా ఎవరి కాళ్ళ పైన వాళ్ళు నిలబడడం దేశానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో ఊరుకొండ రమాదేవి భూషణ్ ఉష సుజాత సిల్వర్ యాదమ్మ సిల్వర్ మాధవి గోకుల్ సరోజ పద్మ ముదిరాజ్ లలిత ముదిరాజ్ ప్రసన్న ముదిరాజ్ కవిత స్రవంతి రజిని విద్యాసాగర్ గౌని భాను ప్రకాష్ రెడ్డి కొత్తపేట ప్రభాకర్ యమ్మ భాష నరసింహారెడ్డి గోగు శేఖర్ రెడ్డి ఊరుకొండ శ్రీనివాస్ ఉపేందర్ కార్తీక్ దీపక్ మొదలగువారు పాల్గొని మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## బిసి సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి నియామకం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర 'బి సి సంక్షేమ సంఘం' రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా పూర్వ మహబూబ్ నగర్, ప్రస్తుత నగరకర్నూల్ జిల్లా కు చెందిన ఎల్.శ్రావణి నియమితులయ్యారు. ఈ మేరకు బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తన చేతుల మీదుగా శ్రావణి కి 'నియామక పత్రం' అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. బి సి లు ముఖ్యంగా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి, అభివృద్ధి లోకి వచ్చి బి సి ల ఆకాంక్షలు నెరవేర్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎల్ శ్రావణి మాట్లాడుతూ తనను ఒక మహిళగా గుర్తించి, అధ్యక్షుడు తనపై పెద్ద బాధ్యత ఇచ్చాడని, తనకు ఇచ్చిన బాధ్యత ను ఒక 'పాలమూరు బిడ్డ' గా ముందు ఉంది అందరికి న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేసారు. కార్యక్రమంలో నీల వెంకటేష్, జనార్దన్, పగిడాల సుధాకర్, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్బంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సన్మానం



**ముషీరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** మహిళలు స్వయం సమృద్ధి సాధించడం వల్ల సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెరుగుతాయని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ అడ్మిన్స్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వమన్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు ఎ.సృజన గౌడ్, రేసు వైష్ణవి, తహసీన్ సభ లను లను జస్టిస్ వామన్ రావు ఘనంగా సన్మానించారు. అమెరికా చికాగో రాష్ట్రానికి చెందిన సంస్థ సుబేదర్ అమీర్ అలీ ఖాన్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ, యాస్మిన్ కౌసర్, డా.ధనంజయ్ హైకోర్టు న్యాయవాది, విద్యావేత్త డా.రవితేజ పాల్గొని ప్రసంగించారు.

## మహిళ ఎదుగుతేనే సమాజం మనుగడ

- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు




**మార్చి 08 (ప్రజా జ్యోతి) :** మహిళ అన్ని రంగాలుగా ఎదిగితేనే సమాజం మనుగడ సాగుతుందని మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో సంస్థ మహిళలతో పాటు ఇతర మహిళలకు సన్మానం కార్యక్రమం చేశారు. నేటి సమాజంలో చాలా మంది మైండ్లో బిడ్డ పుడితేనే భద్రత ఉండదు, కొడుకు పుడితేనే భద్రత ఉంటుందనే భావన ఉందని, కాని ఆ భావన నిజం కాదన్నారు. కూతురు పెళ్లి చేసి పంపించినా తల్లిదండ్రుల మీదనే ఎక్కువ ప్రేమ కొనసాగుతుందన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థలో మహిళా ప్రాతినిధ్యాన్ని మరింత పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, గ్రేటర్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, అడ్వైజర్ బోర్డు మెంబర్ గాధిరాజు స్రవంతి, మహిళ అధ్యక్షురాలు గీతానంద్, ప్రధాన కార్యదర్శి స్వప్న, ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీవాణి, సునిత, జాతీయ కార్యవర్గసభ్యులు వరికుప్పల గంగాధర్, నాగేంద్ర, నాయకులు వెంకటేశ్ గౌడ్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

- కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ
- జగదీర్ గుట్టలో కాంగ్రెస్ పార్టీ



**కుత్బుల్లాపూర్, మార్చ్ 8 (ప్రజా జ్యోతి :** నాయకు రాలు మహిళా సమైక్య అధ్య క్షులు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో మహిళా శక్తిని చూపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు చట్టసభలలో రిజర్వేషన్ అమలు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు తిప్పి కొట్టాలని అన్నారు తరువాత సికింద్రాబాద్ మహిళా దినోత్సవ సీఎం బహిరంగ సభకు మహిళలు కదిలి వెళ్లారు కార్యక్రమంలో సమైక్య నాయకులు శాంతి ఝాన్సీ సత్యలక్ష్మి సులోచన గడ్డమీది కళావతి లక్ష్మి సత్యలక్ష్మి జయమ్మ ఇతరులు పాల్గొన్నారు.

## అంబీర్ చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబీర్ చెరువు పరిరక్షణకై చేపట్టవలసిన చర్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులు, నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పథకం కింద ఎన్నో చెరువులను అభివృద్ధిపరిచి మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలు చేపట్టి సమీప కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేసే విధంగా చెరువులను అభివృద్ధి పరచామన్నారు. అదేవిధంగా అంబీర్ చెరువులో కూడా మురుగునీరు కలవకుండా మురుగునీరు మళ్లింపు చర్యలను చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులపై కాలనీవాసులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఇరిగేషన్ డిఈ నరేంద్ర, మున్సిపల్ డీఈ దాసయ్య, ఏఈ లక్ష్మీ నారాయణ, నాయకులు శ్రీకర్ గుప్తా, జశ్వంత్, సాంబశివారెడ్డి, శిల్ప, సాయి, ప్రదీప్, గురుమూర్తి, ఎన్ఆర్ఐ కాలనీ వాసులు సాయిరాజ్, సుబ్బరాజు, శివ, తేజ, త్రినేత్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణనే దేశ సంరక్షణ

జగిత్యాల బ్యూరో, మార్చి 8, (ప్రజాజ్యోతి)

మహిళలు ఆరోగ్యవంత జీవనాన్ని కొనసాగించే విధంగా సంరక్షించబడినప్పుడే దేశం సురక్షితంగా సంరక్షించబడుతుందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సి.పద్మిని కుమార్ పేర్కొన్నారు.స్థానిక ఐఎంఏ హాల్ లో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని








ఐఎంఏ జగిత్యాల గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మిని మాట్లాడుతూ దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు క్యాన్సర్ ముక్త్ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సర్వైకల్ క్యాన్సర్ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు., 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ మాట్లాడుతూ జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీలత మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు అందించే వ్యాక్సిన్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు ఈరోజు నిర్వహించిన శిబిరంలో 28 మంది బాలికలు మరియు మహిళలు వ్యాక్సినేషన్ పొంది ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య నిపుణురాలు డాక్టర్ గూడూరి శ్రీలత, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ నాగరత్న, డాక్టర్ మోర రోజా, డాక్టర్ సుదక్షణ దేవి, డాక్టర్ స్వరూప మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, మార్చి8, (ప్రజాజ్యోతి)

జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా



కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్, ఐఏఎస్ అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఆస్తి పన్ను బకాయి:**

1355.07 లక్షలుఎరియర్స్: 572.53 లక్షలుప్రస్తుత బకాయి: 782.54 లక్షలుఇప్పటివరకు వసూలైన మొత్తం: 699.80 లక్షలుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను మరియు ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100% పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం %-% 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ఈ తనిఖీలలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, రెవెన్యూ ఆఫీసర్ కనకయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాల్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## శివాలయంలో వైభోపేతంగా శివ పంచాక్షరి జపం



జమ్మికుంట, మార్చి8( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం బొమ్మల గుడి లో లోకకల్యాణార్థం తలపెట్టిన ఐదు కోట్ల శివ పంచాక్షరి జపం చేసి స్వామివారికి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా పంచామృతాలతో రుద్రాభిషేకం ఆలయ అర్చకులు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో వైభోపేతంగా నిర్వహించారు.. శివ పంచాక్షరి జపం లో భవాని భక్తమండలి భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు..

## ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ స్కీం వర్తింపజేసేందుకు కృషి చేస్తా..

### పిఆర్టియు-టిఎస్ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి

జగిత్యాలటౌన్, మార్చి 8, (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయులక సంక్షేమం కోసం ప్రవేశపెట్టనున్న హెల్త్ స్కీమును ప్రైవేటు ఉపాధ్యాయులకు వర్తింప





చేసే విధంగా కృషి చేస్తానని పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు జగిత్యాల విచ్చేసిన సందర్భంగా విద్యానగర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు టిఎస్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని వారు అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత శాసనమండలిలో ఉపాధ్యాయులకు



అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయుల అదృష్టమని వారన్నారు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి ని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు అనంతరం వారు మహిళా ఉపాధ్యాయులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు ప్రధాన కార్యదర్శి చాలా అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుజగిరి జమున శశికళ జయప్రద తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### హాజరు అయిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, మార్చి8,( ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలో ధరూర్ క్యాంప్ లో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా 5 కోట్లతో ఇందిరా మహిళ శక్తి జిల్లా సమాఖ్య భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ , జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత, డి అర్ డీ ఓ పీ.డి రఘువరన్,మాజీ మున్సిపల్ చైర్మన్లు జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, జిల్లా ఆర్ టి ఏ సభ్యులు కమటాల శ్రీనివాస్,ఆర్డీఓ మధుసుధన్,కమిషనర్ చిరంజీవి,మెప్మ ఏవో శ్రీనివాస్,అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

కరీంనగర్ బ్యూరో, మార్చి 08, (ప్రజాజ్యోతి)

నగరంలోని వాసవి శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శాతవాహన వాసవి క్లబ్



అధ్యక్షతన ఎలగందుల మునీందర్ ఆధ్వర్యంలో శనివారం వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శాతవాహన వాసవి క్లబ్ అధ్యక్షులు ఎలగందుల మునీందర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ లతో కలిసి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న తోపాటు శాతవాహన వాసవి క్లబ్, ఇతర ఆర్యవైశ్య మహిళా సంఘాల మహిళలను శాతవాహన వాసవి క్లబ్ అధ్యక్షులు ఎలగందుల మునీందర్ శాలువాలతో ఘనంగా సన్మానించాచి.వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎలగందుల మునీందర్ మాట్లాడుతూ.మహిళలు ఒక వంటింటికే పరిమితం కాదని, అన్ని రంగాల్లో వారి వారి వృత్తిని బట్టి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని తమ లక్ష్యసాధనే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆడదంటే అబల కాదు సబల అని నిరూపించుకోవాలని కోరారు. మహిళామణులు ఎంతో శక్తివంతులని,మీ శక్తిని మీరు గుర్తించలని,మహిళలు తన కుటుంబాన్ని చూసుకుంటూ.. సమాజం పట్ల, ఉద్యోగ బాధ్యత పట్ల, వ్యాపారం వంటి ప్రతి రంగంలో విశేషమైన పాత్ర మహిళలు పోషిస్తున్నారన్నారు. మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి కీలకంకావాలని, మహిళలు స్వీయ విశ్వాసాన్ని పెంపొందించుకుని,వారు కోరుకున్న గమ్యాన్ని చేరుకోవలని మనస్ఫూర్తిగా కోరారు.సమాన హక్కులకోసం, స్వేచ్ఛ,గౌరవం,లక్ష్యాల కోసం అందరం కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ శాతవాహన ప్రధాన కార్యదర్శి వోల్లల సత్యనారాయణ, కోశాధికారి రాచమల్ల భద్రయ్య, జోనల్ చైర్మన్ పోకల లక్ష్మీనారాయణ, ఆర్సి పాత రాధా కిషన్,క్యాబినెట్ సెక్రెటరీ జైన అర్చన, ఉమెన్ యెంపవర్మెంట్ రాచమల్ల గాయత్రి, జైంట్ సెక్రెటరీ తొడుపునూరి తిరుపతి, జిల్లా కోఆర్డినేటర్ కైలాస నవీన్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు జీడిగె సాయి కృష్ణ, ఇతర మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీ ని గౌరవించాలి

### రామగుండం కమిషనరేట్ అడ్మిన్ డీసీపీ రాజు

### పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం

### కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 8:

స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీ ని గౌరవించాలి అని అడ్మిన్ డీసీపీ సి. రాజు అన్నారు. ఈ మేరకు శనివారం అంతర్జాతీయ



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్బంగా అడ్మిన్ మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అడ్మిన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, సంపత్ ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హోం గార్డ్స్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన వారిని ప్రభుత్వ పరంగా కఠినంగా శిక్షిస్తాం

జగిత్యాల, మార్చి8, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొంతమంది ఆగౌరవపరిచిన సందర్భంగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ





విప్,స్థానిక ఎమ్మెల్యే నేడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి,విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,అంకం సతీష్,హనుమాన్ రెడ్డి, మాజీ ఎస్సీ ఎస్టి అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమల రాజ్ కుమార్, దళిత సంఘం నాయకులు శంకర్,గంగాధర్,రమేష్, చిత్ర నరేష్, బొనగిరినారాయణ, శోభన్ననక్కజీవన్,సతీష్, ఇజ్రాయిల్,శేఖర్ ,ప్రవీణ్,రవి,ప్రభాకర్,ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగారం,సతీష్,వివిధ కుల సంఘాలసభ్యులు, అంబేద్కర్ సంఘం సభ్యులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి),, మార్చి 8:

నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా యైటింక్లైన్ కాలనీలో జరిగిన బొంకూరి చంద్రమౌళి-తిరుమల దంపతుల కుమారుడు





విద్యాసాగర్- అఖిలల వివాహ వేడుకలకు తమ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దంపతులిద్దరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, దుర్గం విశ్వనాథ్, దుర్గం వసంత, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, రాపెల్లి కుమార్, గంధం శంకర్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, గూడూరు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చొప్పదండి, మార్చి 8 ( ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్



కొండ గంగయ్య మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనూ ఫలించవని అన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ఇతివృత్తం(థీం) తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, పురుషులకంటే మహిళలు తామేమి తక్కువ కాదని అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. సమాజంలో వారికి మంచి గుర్తింపు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత కు తన తోటి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులందరు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన అనూష,వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆదివారం, 09 మార్చి 2025ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లందు, మార్చి 8, ప్రజాజ్యోతి:
పట్టణంలోని ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్ లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాల కరస్పాండెంట్ ఒంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలలో తమ పాఠశాలలో నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఇది ఒక పండుగలా కార్యక్రమాన్ని తమ పాఠశాలలో జరుపుకుంటామని పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు

బూర్గంపహాడ్, మార్చి 08, ప్రజా జ్యోతి :
బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాకలో గల బ్రిలియంట్ హై స్కూల్ అండ్ కాలేజ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ నంది అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి హాజరయ్యారు.




అనంతరం ఆమె మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఉపాధ్యాయులకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి ఉపాధ్యాయులను శాలువా, మెమెంటో తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కృషి పట్టుదలతో పనులను సకాలంలో పూర్తి చేయగల సత్తా కలవారని, నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకుంటే భవిష్యత్తులో మహిళాభ్యున్నతి సాధ్యమన్నారు. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే తన కుటుంబాన్ని బలపరుస్తూ సమాజాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారితకై ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

చుంచుపల్లి, మార్చి 8, ప్రజాజ్యోతి :
చుంచుపల్లి మండలంలోని ధన్బాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వేడుకలు శనివారం ఘనంగా




నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి కలిసి వద్దాం. ఇది మహిళల విజయాలను గౌరవించటానికి అంకితం చేయబడిన రోజని అన్నారు. సైన్స్, రాజకీయాలు, వ్యాపారం, విద్య లేదా కళలు ఏదైనా, సమాజాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి మహిళలు చాలా కృషి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జార్జి రెడ్డి, బ్రదర్ అభిలాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కక్షిదారులకు పులిహోర ప్యాకెట్ల వితరణ

ఇల్లందు, మార్చి 8, ప్రజాజ్యోతి :
పోలీస్ శాఖ అద్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సహకారంతో శనివారం కోర్టులో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను ఇల్లందు కోర్టు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి, డిఎస్పి ఎన్. చంద్రభాను చేతుల మీదుగా వితరణగా అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖ, ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కోసం వచ్చే కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలని కోరారు. మహిళలు సమాజంలో అవకాశాలను అందిపుచ్చుకొని ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ. బత్తుల సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, మాజీ ఏజీపీ కలవల సుధాకర్, సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్, ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అను, వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి బోనగిరి రవి కిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు, పోలీస్ శాఖ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్‌దే అంతిమ తీర్పు

ఇల్లందు, మార్చి 8, ప్రజాజ్యోతి :
లోక్ అదాలత్ దే అంతిమ తీర్పు అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్




సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇల్లందు కోర్టు ఆవరణంలో ఇల్లందు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాల్ తో రాజీ పడినట్లయితే ఇరువర్గాలు గెలిచినట్టే అని, తద్వారా ఎంతో విలువైన కాలం, డబ్బును ఆదా చేసుకున్న వారు అవుతారన్నారు.
లోక్ అదాలత్ లో రాజీ పడిన కేసులకు చట్టబద్ధత ఉంటుందని, పై కోర్టుకు వెళ్లి అప్పిల్ చేసుకునే అవకాశం ఉండదని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కోర్టు ఆవరణంలో శరత్ మ్యాక్స్ ఐ కేర్ విజన్ నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షల కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం కక్షిదారుల కోసం చేసిన పులిహోర ప్యాకెట్లను జడ్జి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్యా రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు, పోలీస్ సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ పై అత్యాచారం..

## ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి
## సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం

బూర్గంపహాడ్,మార్చి08, ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లా రాయికల్ లో దళిత ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, సిఐటియు మండల కన్వీనర్



పాండవుల రామనాథం డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మొరంపల్లి బంజర ఆరోగ్య కేంద్రం ఎదుట ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. దేశంలో మహిళలకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న చట్టాలు మహిళలకు రక్షణగా ఉన్న చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురైన ఆశా వర్కర్ కుటుంబానికి అట్రాసిటీ అత్యాచారం చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, మహిళలే ఈ సృష్టికి ప్రధానమని మహిళలకు అన్నిటిలోనూ సమానమైన హక్కు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కల్కినేని తిరీష్, సీనియర్ నాయకులు సారెడ్డి దామోదర్ రెడ్డి, ఆశా మిడ్డే మీల్స్ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం నిర్వహించిన జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మిరియాల రామ కృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శనివారం ప్రత్యేకత మహిళా దినోత్సవం కావున ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ మహిళలకు, మరియు జనసేన పార్టీ వీర మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.
జనసేన పార్టీ ఆవిర్భవించి మార్చ్ 14తారీఖుతో 12 సంవత్సరాలు పూర్తి చేసుకుంటానా సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి జనసైనికులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనాడు పవన్ కళ్యాణ్ ఎలాంటి సిద్ధాంతంలో పార్టీని స్థాపించారో నేటికీ కట్టుబడి అదేవిధంగా జనసేన పార్టీన్ని ముందుకు తీసుకెళున్నారు. పార్టీ స్థాపించిన నాటి నుండి తనదైన శైలిలో ప్రజా గలాన్ని వినిపిస్తూ సమస్య పరిష్కారం కోసం ప్రశ్నిస్తూ పరిష్కార మార్గం చూపెట్టడం జరిగింది. ఆనాటి పరిస్థితుల వల్ల ప్రజాక్షేత్రంలో ఓడిపోయిన, వెనకడుగు వేయక విజయం అంటే ఇలా ఉండాలి అని దేశ ప్రజలు తన వైపు చూసేలా చేశారు అధినేత పవన్ కళ్యాణ్ అవినీతి పరిపాలనకు ఆమడ దూరం ఉంటూ, ఆదర్శ పరిపాలన అందిస్తున్నాడు. అలాంటి నాయకుడు వెనక నేను నడుస్తూ, ప్రజలకు సేవ చేయడం నాకు అదృష్టంగా భావిస్తున్నాను, నాలాంటి నాయకులతోపాటు , ఎందరో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ , మంచి పరిపాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ యువత పట్ల అదేవిధంగా తెలంగాణ ప్రజానీకం పట్ల అవసరమైన సందర్భంలో తనకున్న ఇష్టాన్ని వ్యక్తపరుస్తూనే ఉంటారు, పలు సందర్భంలో తెలంగాణరాష్ట్ర ఉద్యమం తణుకు స్ఫూర్తిని ఇచ్చిందని తన భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో వరదలు వచ్చిన సమయంలో కూడా పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా కోటి రూపాయలు విరాళం ప్రకటించి ఇవ్వటం జరిగింది. తెలంగాణ సమస్యలపై తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనిస్తూ జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులకు దిశా నిర్దేశం చేయడం కూడా జరిగింది. తెలంగాణ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రతి సమస్యపై పోరాడాలని నియోజకవర్గ ఇన్చార్జులను ప్రకటించడమే



కాక గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సైతం కొన్ని నియోజకవర్గాల్లో అతి సామాన్య మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన యువతను ఎమ్మెల్యే అభ్యర్థులను నిలపడం జరిగింది. యువతను ప్రోత్సహించడంలో అధినేత పవన్ కళ్యాణ్ కి యువత పట్ల ఉన్న మక్కువ అర్థం అవుతుంది. నాలాంటి యువతను ప్రోత్సహించిన పార్టీ జనసేన పార్టీ అని మిర్యాల రామకృష్ణ తెలియజేశారు. అలాగే మార్చి 14వ తారీఖున జరిగే ఆవిర్భావ సభకు ఖమ్మం అసెంబ్లీ జనసేన పార్టీ శ్రేణులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని అధినేత ఇచ్చే సందేశాన్ని నిశితంగా గమనించి ప్రజలకు చేరవేయాలని మిరియాల రామకృష్ణ పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
## జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ




సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం చేపట్టిన జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10 వేల 500 కేసులు పరిష్కరించినట్లు, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్ లో 12 వేల కేసులు పరిష్కారానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు, భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ పురస్కరించుకుని జిల్లాలోని కోర్టుల్లో 9 లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి



సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ కేసులకు సంబంధించి ప్రమాదంలో భర్త మరణించిన వసంత కు 14 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, ఉషారాణి-శివ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె. ఉమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లందు, మార్చి 8, ప్రజాజ్యోతి :
సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా ఆధ్యరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లను సేవా అధ్యక్షురాలు వి.రమ పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి పాఠశాల నుండి సిఇఆర్ క్లబ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, సెలవు లేకుండా శ్రమించే నిరంతర శక్తి మహిళ అని, నిత్యం కుటుంబం గురించే ఆలోచించే ఏకైక వ్యక్తీ అని ప్రశంసించారు. మహిళలు అన్ని రంగాలలో వృద్ధి చెందుతున్న ఇంకా ఆడ-మగ బేధలున్నాయని, ఇది తొలిగి సమాన హక్కులు రావాలని




ఆకాంక్షించారు. అనంతరం ఏరియా జియం వి.కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు నేటియుగంలో పురుషులతో సమానంగా ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మహిళల ఆటలు, పాటలు, నాటికలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఉత్తమ మహిళలుగా ఎంపికైన పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయి స్వరూప్, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణి, సేవా సెక్రెటరీ సులక్షణ, లేడీస్ క్లబ్, సేవా సమితి సభ్యులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

## మహిళా సిబ్బందికి ఘన సన్మానం

ఇల్లందు, మార్చి 8, ప్రజాజ్యోతి :
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణలు శాలువాలతో ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అగ్రభాగాన ఉంటున్నారని పేర్కొన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ సాధికారతే బిజెపి లక్ష్యం
### బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8, ప్రజాజ్యోతి :
మహిళ సాధికారతే బిజెపి లక్ష్యం అని బిజెపి లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ స్పష్టం చేశారు శనివారం. ప్రపంచ



మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని లాలు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని లాలు తండా గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ మాలోత్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి స్వరూపునులకు శుభాకాంక్షలు తెలిపారు. పురాతన కాలం నుండి నేటి వరకు వివిధ రంగాల్లో మహిళలు పోషించిన కీలక పాత్రలను వివరించారు. నేడు అన్ని రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా కార్పొరేట్ రంగంలో రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ట్రిపుల్ తలా బారిన పడిన 12 కోట్ల మంది ముస్లిం మహిళల హక్కులను గత ప్రభుత్వాలు విస్మరించాయని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఇస్లామిక్ దేశాలు కూడా సమర్థించాయని తెలిపారు. బేటి బచావో...బేటి పడావో..వంటి కార్యక్రమాలు కేవలం నినాదాలకు మాత్రమే పరిమితం కాదని, మహిళా అభ్యున్నతికి బిజెపి చేపట్టిన కార్యక్రమమన్నారు. మోడీ ప్రభుత్వం మహిళలకు చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా పెరిగిన ప్రాతినిధ్యం నిర్ధారిస్తుందని ఆయన ప్రశంసించారు. అనంతరం మహిళను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావుల రాము. ఏఎన్ఎం బట్టు మంజుల. ఆశా వర్కర్లు పద్మ. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ నాయకుడు సాయిబాబాకు పరామర్శ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
బీఆర్ఎస్ శేరిలింగంపల్లి మండల నాయకుడు,ఖాజాగూడ మాజీ కార్పోరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాతృమూర్తి అరవింద భాయి ఈనెల 5వతేదీన



మృతి చెందారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితుడు రౌతు కనకయ్యతో కలిసి శనివారం సాయంత్రం ఖాజాగూడలోని అరవింద భాయి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారు అరవింద భాయి కుమార్తె మంజుల,కుమారులు రాజు, సాయిబాబాలను పరామర్శించి తీవ్ర సంతాపం ప్రకటించారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న కాకతీయ పాఠశాల మహిళా మణులు

**-మహిళ ఈ సృష్టికి మూలం .. మహిళలు లేనిది జననం లేదు**

**-ఈ భూమి మీద అన్య దేవతలను పూజించాలంటే అది మహిళ వల్లనే అవుతుంది**

గద్వాల (ప్రజా జ్యోతి)

మార్చి 08:గద్వాల జిల్లా కేంద్రంలో కాకతీయ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో నృత్యాలతో కేక్ కటింగ్ లతో ఎంతో ఆహ్లాద భరితంగా పండుగ వాతావరణంతో మహిళా



దినోత్సవాన్నిజరుపుకోవడం జరిగింది.మహిళలు అన్ని రంగాల్లో వారి ప్రాధాన్యతను చూపిస్తున్నారు ఇదే విధంగా ప్రతి ఒక్క మహిళ అన్నింటిలో రాణించాలి అని పాఠశాల డైరెక్టర్ సువర్ణ జోషి మరియు ప్రియాంక మహిళమనులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది,ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీమ జేమ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క మహిళలో తనకంటూ నిగుడు క్రితమైనసృజనాత్మకతను వెలికి తీసేలా తమ ఉనికిని చాటుకొనేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు నేటి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు ఆటలలో గెలిచిన మహిళలకు పాఠశాల డైరెక్టర్లు సువర్ణ జోషి మరియు ప్రియాంక కురువ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.

# ఘనంగా శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## గరుడ ముద్దా, గుట్టపైకి ఫలహారం బండ్లు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్సై ధర్మ

చిట్యాల మార్చి 08(ప్రజా జ్యోతి):

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు గరుడ ముద్ద కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే భక్తులు గుట్టపైకి ఫలహార బండ్లు తీయడం జరిగింది. ఆదివారం నాడు శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడం



జరుగుతుంధి ఎస్సై ధర్మ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా భక్తుల అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓర్సు రాజు,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,మాజీ ఎంపిటిసి ముద్దసాని నీతా రమణారెడ్డి, తోల్సుసూరు సైదులు, డైరెక్టర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల గోడు పట్టదా?

**బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సీ సెల్ అధ్యక్షుడు మావురపు మహేష్.**

చొప్పదండి, మార్చి 8 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి పట్టణం లో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నా పట్టించుకునే వారే లేరని మండల బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మావురం మహేష్ అన్నారు.సెంట్రల్ లైటింగ్ పనులు మధ్యలోనే వదిలేసి 16 నెలలు గడుస్తున్నా పట్టించుకునేవారు లేరన్నారు. పట్టణ ప్రజలు,విద్యార్థులు, వ్యాపారస్తులు దుమ్ము ధూళి లోనే,ప్రయాణం చేస్తూ వ్యాపారాలు నిర్వహిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర అస్వస్థతకు లోనై అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. రహదారి విస్తరించకుండానే డివైడర్ , డ్రెయినేజీ నిర్మించడంతో పట్టణంలో రహదారి ఇరుకుగా మారి భారీ వాహనాల వల్ల వాహన చోదకులు ప్రమాదాల భారిన పడుతున్నారని అన్నారు. రహదారి పై ఒక భారీ వాహనం వెళ్తే మిగిలిన వాహనాలు పక్కగా వెళ్లే పరిస్థితి లేదని చెప్పారు. పైగా ఇరుకుగా మారిన రోడ్డు పై సగానికి పైగా మట్టి పేరుకుపోవడం వల్ల భారీగా దుమ్ము లేవడం,అది పీల్చుకునే వాహనదారులు,వ్యాపారస్తులు,ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. అలాగే త్వరితగతిన రహదారి విస్తరణ చేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కోరారు.

# మహిళలంటే సమాజంలో చిన్నచూపు

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు.

రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు.

మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతతోనే సమాజ అబివృది:జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్

## పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

జగిత్యాల , మార్చి8, (ప్రజా జ్యోతి)

జగిత్యాల పోలీస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోసత్సవ వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ మహిళ





సాధికారికతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి ఎస్పి ఘనంగా సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సంధర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని,





మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి తెలిపారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న



ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్ ,టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్లు కావ్య చెప్పారు. తిరుమల శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి భారీగా భక్తులు వెళ్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. కరీంనగర్ నుంచి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుంచి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు , స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజు రైలు నడిపేలా చర్యలు తీసుకోండని మంత్రి పొన్నం కోరారు .

# మహిళలు పురుషులతో సమా నంగా రాణిస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం

## బాలింత మృతి బాధాకరం

## బిడ్డకు శ్రేయస్కరమైన పాలిచ్చే బాధ్యత నాది

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ భోజ్జు పటేల్

## "వెద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో" ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 8, (ప్రజా జ్యోతి)

సమస్త జగతికి మూలాధారం స్త్రీలని,మహిళలు పురుషుల తో సమానంగా రాణిస్తేనే అన్ని రంగాల్లో







అభివృద్ధి సాధించగ లమని వెద్మ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు - ఖానాపూర్ నియో జకవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివా రం ఉట్నూరు మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని రాంజీ గోండు భవ నంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వెద్మ ఫౌండేషన్ తరపున ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సకల జగతికి ప్రాణం పోసే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల న్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పురుషులతో సమానంగా మ హిళలు నేటి తరంలో అన్ని రం గాల్లో రాణిస్తున్నారని, ఒక స్త్రీ తలచుకుంటే సాధించలేనిది ఏ దీ ఉ ఒడదని అన్నారు. సంస్కృ తి, సాంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి మహిళలపై ఉం దని అన్నారు. శుక్రవారం రాత్రి మృతి చెందిన శ్రీవిద్య పసి బి డ్డకు పాలిచ్చే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. ఆ మె మృతి బాధాకరమని, ఇలా మధ్యంతరంగా మృతి చెంద డం తనను కలిచి వేసిందన్నా రు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనం తరం డాక్టర్లకు, అంగన్వాడిల కు, ఆశావర్కర్ లకు, వెద్మ ఫౌండేషన్ తరపునా శాలువా తో సత్కరించి, జ్ఞాపికను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొ న్నారు.

# రాష్ట్రంలో మొదలైన విద్యుత్ కోతలు

మొదటిపేజీ తరువాయి..

ఈ రోజు హైదరాబాద్‌లో నేనుండే బండ్లగూడ ఏరియాలో రెండు గంటల్లో ఆరు (6) సార్లు కరెంటు పోయింది!! రేవంత్ గారు.. మీరు కోతలు-ఎగవేతల సీఎం కాకపోతే మరేంది? అని ప్రశ్నించారు. మీ పాలనంతా అంధకారమే అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇక కేసీఆర్ పాలనలో 24 గంటల నిరంతర కరెంటుతో పదేండ్ల పాటు గుండెలపై చెయ్యేసుకొని కంటి నిండా నిద్రపోయిన రైతన్నకు.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది రేవంత్ సర్కార్. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం కావడంతో ఓవైపు భూగర్భ జలాలు అడుగంటి, మరోవైపు కరెంటు కోతలతో పంటలకు నీళ్లందక పచ్చని పొలాలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం ఉ ఒడిపోయింది. కడుపుమండి అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు.

# వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్‌కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడింది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967